

వర్ణ దేవుడా కరుణించవా

నవతెలంగాణ- వంగూరు

వర్ణ దేవుడా కరుణించవా అంటూ వంగూరు మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన రైతు శ్రీశైలం ఆవేదన వ్యక్తం చేశారు. తనకున్న ఏడెకరాల పొలంలో రెండు ఎకరాల పత్తి గింజలు వెయ్యగా వర్షాలు రాకపోవడంతో పొలంలో వేసిన గింజలు మొలక ఎత్తకపోవడంతో వారు భయాందోళనకు గురై ట్రాక్టర్ ట్యాంకర్ తో నీళ్ళ తీసుకువచ్చి రెండెకరాల పొలంలో నీరు పోయడం అంటే కష్టతరంగా మారిందని వారు తెలిపారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని తిర్మలపూర్ గ్రామానికి చెందిన అజమోని నర్సిములు(50) అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని యువసేన సభ్యులు టిఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారికి తెలిపిన వెంటనే వారి మృతికి సంతాపం ప్రకటించారు. అంత్యక్రియలకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయంగా యువసేన సభ్యుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వరి మైపాల్ రెడ్డి, అభిమన్యు యువసేన మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, యువత మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్, సీనియర్ నాయకులు పేరుమల్ల నర్సిములు, రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కావాలి రాజు, విక్టరీ వెంకటేష్, శ్రీను, చంద్రయ్య, నర్సిములు, బాలకిష్టి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న కూరగాయాల ధరలు

- దళారులు పెంచుతున్న ధరలు
- రైతులకు అందుబాటులో లేని ధరలు
- కూరగాయల సాగుపై దృష్టి కరువు
- రూ. 200లకు చేరువలో బీర్నీస్, టమాట రూ.120లు
- దిగుమతి కూరగాయల పెరిగిన ధరలు
- ఆందోళనలో రైతులు, వినియోగ దారులు



కూరగాయాల ధరలు చుక్కలనంటున్నాయి. కూరలలో రోజు వినియోగించే పచ్చిమిర్చి కిలో 120,టమాట రూ.90, పలుకగా బీర్నీస్ ఏకంగా రూ 220కి చేరింది. దింతో ఈ ధరలను చూస్తే సామాన్యులకు కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. దీంతో ఎమి తినలేక పచ్చడి మెతుకులతో కడుపు నింపుకోవాల్సి వస్తోంది. ఉత్పత్తిలేక కర్ణాటక,ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల నుంచి కూరగాయాలను దిగుబడి చేసుకోవాల్సివస్తోంది.

నవతెలంగాణ–మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

దళారులు సిండికేటుగా మారి కూరగాయల ధరలు పెంచడం, నికంగా సాగు తగ్గడం, బెల్గాం మధనపల్లి వంటి ప్రాంతాల నుండి కూరగాయలను దిగుమతి చేసుకోవడం వంటి కారణాల చేత ఉమ్మడి జిల్లాలో కూరగాయల ధరలు ఆమాంతం పెరిగాయి. కూరగాయల సాగుపై ప్రభుత్వం దృష్టి పెట్టడంతో పాటు దళారీ వ్యవస్థను నియంత్రించడం ద్వారా ఇటు రైతులు అటు వినియోగ దారులకు లాభదాయకంగా ఉంటుంది.

మహబూబ్‌నగర్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిలాల్లో బీర్నీస్ కిలొ రూ. 220,పచ్చిమిర్చి రూ. 160,టమాట రూ.90 ఉన్నాయి. అన్ని చోట్ల కూరగాయాల ధరలు మండుతున్నాయి. బీర్నీస్ అత్యధికంగా కిలో గద్వాలల్లో రూ.220, చిక్కుడు రూ.150, వంకాయ, బీరకాయ రూ. 80,దొండకాయ,గొకరికాయ రూ.70ధర ఉంది. పచ్చిమిర్చి వనపర్తిలో రూ. 160పలుకుతోంది.నాగర్‌కర్నూల్‌జిల్లాలో అచ్చంపేటలో చామగడ్డరూ.80, కీరదోస రూ.80, పాలకూరకట్ట రూ.25గా ధరలున్నాయి.నారాయణపేట జిల్లాలో కూరగాయాల సాగు పూర్తిగా తగ్గిపోయింది. యాజంగిలో 1700 ఎకరాల్లో వర్షకాలంలో 800 ఎకరాలు సాగు చేస్తున్నారు.జిల్లాకు రోజుకు 165 మెట్రిక్ టన్నులు మాత్రమే అవసరం.కాగా 32 టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతోంది. కూరగాయాలు కొరతతో కర్ణాటక రాష్ట్రంలోని రాయిచూర్,బెల్గాం నుంచి దిగుబడి చేసుకుంటున్నారు. సాదారణంగా కూరగాయల ధరలు సెప్టెంబరులో పెరుగుతాయి. సాగు చేసిన కూరగాయల తోటలు చివరి దశకు చేరుకుంటాయి. అయితే ఈసారి ఆకాల వర్షాల వల్ల కూరగాయల తోటలు తీవ్రంగా నష్టపోయాయి. దీంతో జూన్ చివరి వారంలో రెట్టింపు అయ్యాయి. బెల్గాం, మధనపల్లి, కర్నూల్‌తో పాటు నల్లగొండ వంటి ప్రాంతాల నుండి ఇక్కడికి దిగుమంతి అవుతున్నాయి. దిగుమతి అయ్యే కూరగాయలను దళారులు తమ ఇష్టానుసారం ధరలు పెంచి అమ్ముతున్నారు. వీరు రైతు మార్కెట్‌లో రైతుల దగ్గర తక్కువకు కొనుగోలు చేసి వినియోగ దారులకు అధిక ధరలకు అమ్ముతున్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రతి యేటా 26 వేల ఎకరాలకు మించి కూరగాయల పంటలను సాగు చేయడం లేదు. జిల్లా అవసరాల రిత్యా 50 వేల ఎకరాలకు మించి సాగు చేస్తే... సరిపోతుంది. వేసవిలో వంకాయ, బెండ తప్ప ఇతర ఏ కూరగాయలు ఇక్కడ సాగు కావడం లేదు. బీర్నీస్ రూ. 180లు, మిర్చి రూ.120లు, క్యారెట్ రూ. 80లు, గోకరి రూ.100లు , ఆలు రూ. 30లు, వంకాయ రూ. 40లు, కాకర రూ. 80లు, దొండ రూ. 40లు, బెండ 40లు, మునగ ఒకటి 10లు, తోటకూ రూ. 10కి 6 కట్టలు, పుంటికూర 8 కట్టలు, మెంతెం కూర 5 కట్టలు, పుదీన ఐదు కట్టలు, పాలకూర 8 కట్టలు ఇస్తున్నారు.

సాగుపై దృష్టి కరువు

జిల్లాలో వాణిజ్య పంటలపై ఉన్న దృష్టి కూరగాయలు, ఆహార పంటలపై ఉండటం లేదు. పత్తి, మిర్చి పంటల సాగు జిల్లాలో మొదటి స్థానంలో ఉంది. కూరగాయల సాగు విషయంలో ఇటు ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదు. జిల్లా అవసరాలకు అనుకూలంగా పంట సాగు లేకపోవడం వల్లనే కూరగాయల కోరత ధరల పెరుగుదలకు అదుపు లేకుండా ఉంటుంది. కూగాయల సాగు చేసే రైతులకు విత్తనాల సరఫరాతో పాటు పంట రుణాలు ఇవ్వాల్సి ఉంది. ముఖ్యంగా పంట నష్ట పరిహారం సైతం ఇవ్వాలి.

దళారుల ఆగడాలను అరికట్టాలి.

ఉమ్మడి జిల్లాలో కూరగాయల కొరత ఏర్పడింది. టమాట 100 , బీర్నీస్ 180లు అయ్యింది. స్థానికందా సాగు లేకనే ఈ సమస్య ఏర్పడింది. ఈసమస్యను అధిగమించాలంటే ముందు పంట సాగును పెంచాలి. దళారి వ్యవస్థను నిర్మూలించాలి. రైతు మార్కెట్‌లో ఆగడాలను అరికట్టాలి. అప్పుడే ధరల నియంత్రణ ఉంటుంది. సామాన్యులు, రైతులు ఇద్దరు ఇబ్బందుల్లో ఉన్నారు. వీరిని గట్టేక్కించాలంటే ముందు సాగు పెంచడానికి రైతులకు అవగహన కల్పించాలి.

గీతా ఐద్వా రాష్ట్ర నాయకురాలు, నాగర్‌కర్నూల్

ఉమ్మడి జిల్లాల్లో మొదటి రోబోటిక్ ల్యాబ్ ఏర్పాటు





నవతెలంగాణ- మహబూబ్ నగర్

మారుతున్న సాంకేతిక విద్యకు అనుకూలంగా విద్యార్థులను తీర్చి దిద్దాలని సంకల్పంతో అకాడమిక్ కరి కులంలో ఆర్టిపిసిఎల్ ఇంట లిజెన్స్ ప్రవేశపెట్టినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జై మమత తెలిపారు. మంగళవారం పాఠశాలల్లో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ ఈ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ భవిష్యత్తు అంతా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ దేనని విద్యార్థులు వారి తల్లిదండ్రులు గుర్తించాలని ఆయన తెలిపారు. మనకు తెలియకుండానే మన చుట్టూ సాంకేతిక పరిజ్ఞానం సాఫ్ట్వేర్ విధానాల ద్వారా విస్తరిస్తూ మనుషులను నడిపించే రోజులు వచ్చాయని తెలిపారు. ఈ రోబోటి విధానాన్ని స్మార్ట్ ఫోన్ ద్వారా నేర్చుకోవడం పాఠశాలల్లోని విద్యార్థులు గేమ్స్ తయారు చేసుకునే విద్యా విధానం నేర్చుకునే అవకాశం ఉందన్నారు. ఇలాంటి విద్యా కార్యక్రమాన్ని ఉమ్మడి జిల్లాలోని మొదటిసారిగా ఈ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న యజమాన్యాని ఆయన అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సాంకేతికలు అనుభవజ్ఞులైన టాటా క్లాస్సెస్ ఎడ్జ్ వారి సహకారంతో విద్యార్థులకు క్లాసులు బోధిస్తున్నామని తెలిపారు. 3వ తరగతి విద్యార్థుల నుండి9వ తరగతి విద్యార్థుల వరకు ఈ క్లాసులు జరుగుతాయని తెలిపారు. దాదాపు 800 మంది విద్యార్థులకు ప్రయోజనం ఉంటుందని తెలిపారు. ఒక్క విద్యార్థికి ఏడాదిలో 30 క్లాసులు బోధిస్తామని తెలిపారు.

ఎస్పీకి అభినందన పత్రం అందజేత



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

జిల్లా పరిధిలో 2023 మొదటి త్రైమాసిక నివేదిక ప్రకారం మొబైల్ ఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్ ఉపయోగించి అనుమానాస్పద వ్యక్తుల పూర్వాపరాల గుర్తించ డంలో పనితీరు గుర్తించి జిల్లా ఎస్పీ కే నరసింహ కు రాష్ట్ర డిజిపి అంజన్ కుమార్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందించారు. మంగళవారం హైదరాబాదులోని డిజిపి కార్యాలయంలో జరిగిన నెలవారి సమీక్షల లో జిల్లాలో సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఫింగర్ ప్రింట్ సేవల కోసం సంబంధించి ఉత్తమ ఫలితాలు ప్రదర్శించి శ్రేష్టమైన పనితీరుకుగాను ఈ ప్రశంస పత్రం అందించారని తెలిపారు.

2వ రోజుకు చేరిన స్కూల్ స్వీపర్ల రిలే దీక్షలు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని స్వీపర్ల సంఘం ఆధ్వర్యంలో 2వ రోజు రిలే నిరాహార దీక్షలు టీటీడీ కల్యాణ మండపం ముందు కొనసాగినాయి. ఈ సమావేశంలో స్కూల్ సూపర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఘటన జిల్లా నాయకులు చంద్రాయుడు వనపర్తి జిల్లా అధ్యక్షులు బాల గౌడ్, మహబూబ్ నగర్ జిల్లా నాయకులు ముర్తుజ నారాయణపేట జిల్లా కార్యదర్శి ఆంజనేయులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి గారు పెన్షనర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి సురేష్ గారు వీఆర్ఏల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి రామచంద్రయ్య గారు గడ్డం ఎల్లప్ప ఆమ్ ఆద్మీ పార్టీ గారు పాల్గొని మద్దతు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో స్కూల్ పేపర్లు కీలక పాత్ర పోషించారు రాష్ట్ర అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు అవుతున్న స్కూలు స్వీపర్ల సమస్యలు పరిష్కారం కాలేదంటే రాష్ట్ర ప్రభుత్వం స్కూలు స్వీపర్లపై సవితి తల్లి ప్రేమ చూపుతుందని వారు విమర్శించారు 1623లతో 4000 తో కుటుంబ పోషణ చాలా ఇబ్బందిగా ఉంటుందన్నారు ఈరోజు కూరగాయల దారులు చూసుకున్న 1623 ఒక వారం కూరగాయలు కూడా రావటం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో స్వీపర్ల బతుకులు అగమ గోచరంగా తయారయ్యా అని వారు విమర్శించారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి స్కూల్ సీపర్లకు వెంటనే కనీస వేతనాలు 27 వేల రూపాయలు ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు.స్కూల్స్ స్వీపర్ల సమస్యలు పరిష్కార కాకుంటే వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని ప్రతిపక్ష పార్టీలు ప్రజా సంఘాలు కార్మిక ఉద్యోగ ఉపాధ్యాయ ఉద్యోగ మేధావులు అందరు కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని వారి సందర్భంగా మద్దతు తెలుపుతూ మాట్లాడారు ఈ కార్యక్రమంలో టిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి విజయకుమార వి పరమేశ్వర్ జయమ్మ శోభారాణి వెంకటమ్మ నాగమణి యాదగిరి గౌడ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు వెంకటయ్య గౌడ్ నరసింహులు బాల నాగయ్య రాములు రాములు మాల వివిధ మండలాల స్కూలు స్వీపర్లు పాల్గొన్నారు.

గ్రామాల ప్రజలకు మంచి వైద్యం అందించాలి

నవతెలంగాణ - మహమ్మదాబాద్

గ్రామీణ ప్రాంతాలలో నిత్యం పిహెచ్ సిల ద్వారా వైద్య సేవలు అందించాలని సెంట్రల్ హెల్త్ టీం.. సభ్యులు డాక్టర్ పర్వీన్ సుల్తానా అన్నారు. మంగళవారం మహమ్మదాబాద్ పి.హెచ్.సి, మొకార్లబాద్ సబ్ సెంటర్ వారు పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. షుగర్ పేషెంట్, బిపి పేషెంట్లు, ఇతర వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న సేవలు అడిగి తెలుసుకున్నారు. పిహెచ్ సి, సబ్ సెంటర్ లొ రికార్డులను పరిశీలించారు. రోగులకు మరుగైన వైద్య సేవలో అందించాలన్నారు. రాష్ట్ర కన్సల్టెంట్ డాక్టర్ లక్ష్మణ్, డిఎంఓ శ్వేత, సిడిహెచ్ ఓ అబ్దుల్ వాసి, డాక్టర్ నాగరాజ్ శెట్టి, మెడికల్ ఆఫీసర్ అబ్దుల్ రైమత్, సూపర్వైజర్లు రాఘవేందర్ గౌడ్, రామ్నాథ్ తదితరులు వైద్య బృందం పాల్గొన్నారు.



ఇంటి స్థలం ఉన్నవారికి ఐదు లక్షలు మంజూరు చేయాలి

- అడ్డాకల్, మూసాపేట మండలాలల్లో ధర్నాలు
- ప్రజా సంఘాల పోరాట వేదిక



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి స్థలం ఉన్నవారికి నిర్మాణం కొరకు ఐదు లక్షల రూపాయలు వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక అద్వర్యం లో మంగళ వారం మహబూబ్ నగర్ రూరల్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్.సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తిలు మాట్లాడుతూ పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. గృహలక్ష్మి కింద పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు కేంద్ర ప్రభుత్వం పది లక్షల ఇంటి నిర్మాణం కొరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు సమస్యలు తక్షణమే పరిష్కారం కాకపోతే జూలై 3న కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు అంతరం రూరల్ తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమం లో వ్యవసా కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు ,సహాయ కార్యదర్శి భగవంతం ,మహిళా కన్వీనర్ శివలీల, నాయకులు ఖాదర్ నాగమ్మ, ఈశ్వర్, కురుమయ్య వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : గ్రామాలల్లో సొంత స్థలం ఉన్న పేదల ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం అడ్డాకల్ మూసాపేట మండల కేంద్రాలలో ప్రజాసంఘాల వేదిక ఆధ్వర్యంలో ధర్నాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ , సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి. కురుమూర్తి మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో అనేక సమస్యలపై సేర్వే చేపట్టడం జరిగిందన్నారు. స్వంత ఇంటి స్థలం ఉన్నవారికి 5 లక్షలతో ఇంటి నిర్మాణాలు చేపట్టాలని,ఇంటిస్థలం లేనివారికి ఇంటిస్థలం మంజూరు చేసి ఇల్లు నిర్మాణాలు చేయాలనీ, అర్హులైన అన్ని రకాల పెన్షన్లు,రేషన్ కార్డులు ఇవ్వాలని,ఉపాధి హామీ పథకంలో రోజుకు రూ.600 ఇవ్వాలని,గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని,సాగు భూముల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా స్కీం వర్క్స్ వివో ఏ, మధ్యాహ్నం భోజనం కార్మికులు, ఆశా వర్కర్లుకు వేతనాలు పెంచాలని అన్నారు. మండలంలో లోని గ్రామాల్లో వివిధ సమస్యలు కూడిన దరఖాస్తులు వినతి పత్రం తహసీల్దార్ కు ఇచ్చారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మునగాల శెట్టి బాలరాజు, అధ్యక్షులు కాసిమ్,కార్యదర్శి ,మండల నాయకులు,కార్యకర్తలు ప్రసాద్,జీవరత్నం, హనుమంతు, మోహన్, రమేష్,ప్రవీణ్ ,ప్రేమ,రాజు,నాగార్జున, అంజి పాల్గొన్నారు



సాయి సెక్యూరిటీ ఏజెన్సీ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి



మహబూబ్ నగర్ : ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వైద్య విద్య కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు పిఎఫ్ చెల్లింపులలో జరుగుతున్న ఏజెన్సీ భారీ అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పెన్షనర్ల సంఘం భవనంలో కార్మికులకు చెల్లించే పిఎఫ్ కోతలు, అవినీతి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని, పిఎఫ్ నూతన శాఖ కార్యాలయాన్ని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కార్యాలయ నోడల్ అధికారి చావ రమేష్ కు ఆసుపత్రి కార్మికులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య విద్య కళాశాలోని కార్మికులకు సాయి సెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీ చెల్లించే ప్రావిడెంట్ ఫండ్ అక్రమాలకు నిలయంగా మారుతున్నాయని ఆరోపించారు. ఏజెన్సీ కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు పిఎఫ్ చట్టానికి తూట్లు పొడుస్తున్నరని మండిపడ్డారు.. కార్యక్రమంలో దేవానంద్, యాదయ్య, మన్యం, శ్రీను,పద్మ,రంగన్న తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల వర్కర్స్ పై విద్యార్థుల తల్లిదండ్రులు దాడి



- పిలిచిన వెంటనే గేట్ తీయలేదని దాడి
- వర్కర్ చంద్రకళ తీవ్ర అస్వస్థత



మహమ్మదాబాద్ : ఆశ్రమ పాఠశాలలో వర్కర్ పై విద్యార్థుల తల్లిదండ్రులు దాడి చేసిన ఘటన మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో జరిగింది. వివరాల్లోకి వెళితే ఆశమ పాఠశాలలో సుమారు 200 మంది విద్యార్థులున్నారు. మంగళవారం మధ్యాహ్న భోజన సమయంలో పాఠశాలకు గేటు మూసి ఉంచారు. అదే సమయంలో అక్కడకు ఓ విద్యార్థి తల్లిదండ్రులు తన కూతుర్ని పాఠశాల వదిలి పెట్టేందుకు వచ్చారు. గేటు తెరవమని వర్కర్లను అడిగితే, విద్యార్థులు తింటున్నారు కొద్దిసేపు ఆగండి అని చెప్పడంతో ఆగ్రహించిన విద్యార్థి తల్లిదండ్రులు గేటు తీసిన వెంటనే అక్కడ ఉన్న వర్కర్ పై బూతు మాటలు తిట్టుకున్నారు. అక్కడే ఉన్న ప్రభుత్వ ఉద్యోగి చంద్రకళపై దాడి చేయబోగా ఆడవారిపై దాడి చేస్తావా అంటూ తిట్టడంతో అక్కడే ఉన్న విద్యార్థి తల్లి చంద్రకళ నెట్టేసి దీంతో కింద పడిపోయింది. ఇక్కడితో ఆగకుండా పిడిగుద్దులు గుద్దడంతో చంద్రకళ స్పృహ కోల్పోయింది. అక్కడే ఉన్న వర్కర్లు ఆమెకు తమ చికిత్స చేసి పక్కనే ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. ఈ విషయం పై మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్లో వర్కర్ ఫిర్యాదు చేశారు. దాడి చేసిన విద్యార్థి తల్లిదండ్రులపై వెంటనే చర్య తీసుకోవాలని వర్కర్లు డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న వార్డెన్ యశోద చంద్రకళ పై దాడి చేసిన సంబంధిత విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. చంద్రకళ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు నవతెలంగాణ కు ఫోన్ ద్వారా తెలిపారు.

విద్యార్థులకు బకిట్లు, మగ్గులు పంపిణి



మహబూబ్‌నగర్ : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బండమీదిపల్లి సాందీపని అనాధాశ్రమంలోని విద్యార్థులకు బండారు పీఠం నిర్వాహకులు కొంగల పాండు బకిట్లు, మగ్గులు పంపిణి చేశారు. బండారు పీఠం నిర్వాహకులు కొంగల పాండు మాట్లాడుతూ మల్లన్న, బీరప్ప, అక్కమహంకాళీ ఆశిస్సులతో మహబూబ్ నగర్ అనాధాశ్రమంలోని విద్యార్థులకు బకెట్స్ మరియు మగ్గులు అందించా మన్నారు. బడులు ప్రారంభం కావడంతో ముఖ్యంగా అనాధాశ్రమాలలో చదివే పిల్లలకు రోజువారీ అవసరాలకు సహాయం అందిం చాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. ఉమ్మడి మహ బూబ్ నగర్ నుండి పేద విద్యా ర్థులు ఇక్కడ చదువుతున్నారని వారికి ప్రభుత్వం అన్ని విధాలా సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో లైద శ్రీను,కురువ పుట్ట శివ యాదవ్ , యాదయ్య, కురువ సంజయ్ కుమార్ ,బోయ రాములు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌పై అవగాహన

ఆత్మకూర్ : పట్టణంలోని వివిధ కళాశాలల యందు తెలంగాణ యువ శక్తిని మేల్కొల్పే దిశగా రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీలు జులై 2న ఉంటుందని, కార్యక్రమం పై ప్రతిభ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వనపర్తి జిల్లా ఎన్ఎస్‌యూ అధ్యక్షులు రోహిత్, హాజరైనారు. కార్యక్రమంలో మక్తల్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తులసిరాజు, ఆత్మకూరు ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఎండి జుబేర్, హరీష్ నాయక్, అంబేద్కర్ శ్రీకాంత్, ఆంజనేయులు, పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల చెరువుల పండుగ నిధులు ఎక్కడ...?

- తహసీల్దార్‌ను నవతెలంగాణ ఉప్పునుంతల విలేకరి సమాచారం కోసం అడిగారు
- ఆర్డీవో పర్మిషన్ తీసుకొని ఫోన్ చేయమన్న తహసీల్దార్



నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం లో దశాబ్ది ఉత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా ప్రారంభించిన ముఖ్య మంత్రి ప్రజలు సంతోషంగా పండగలు జరుపుకోవాలని జూన్ 2 తేదీన ప్రారంభమై 22న ముగిశాయి.దశాబ్ది ఉత్సవాల నిధులు ఆయా శాఖలకు అప్పగిస్తూ నిధులు మంజూరు చేసింది. ఉప్పునుంతల మండల ఎమ్మార్వో మన ఊరు మన చెరువు పండుగ 8 తేదీన ఐదు గ్రామాలల్లో నిర్వహించారు. మిగతా గ్రామాల్లో నిర్వహించలేదని ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు.చెరువు పండుగకు మండలంలో 27 గ్రామపంచాయతీలు ఉన్నా ఐదు గ్రామపంచాయతీలకు మాత్రమే ఎమ్మార్వో పైసలు ఇచ్చినట్లు ఆయా గ్రామ ప్రజలు, పంచాయతీ సెక్రెటరీ, సర్పంచులు, తెలిపారు. 22 గ్రామ పంచాయతీలకు ఓటర్ జనాభా ప్రాతిపదికన అమౌంటు ఇవ్వకుండా దశాబ్ది ఉత్సవాల మీద నిర్లక్ష్యం వహిస్తూ చెరువుల పండుగ మండల ప్రజలకు,కళాకారులకు, నృత్యకారులకు, మహిళలకు, డబ్బు కళాకారులకు, బతుకమ్మను దూరం చేసినట్టు తెలుస్తోంది.

ఉప్పునుంతల విలేకరి మండలానికి మన ఊరు మన చెరువు పండుగకు ఎంత అమౌంట్ వచ్చింది. ఎన్ని గ్రామాలకు అమౌంట్ ఇచ్చారు. ఇంకా అమౌంట్ ఇవ్వని గ్రామాలు ఎన్ని తహసీల్దారును అడిగారు. తహసీల్దారు మాత్రం మీకేం అవసరము మీకెందుకు చెప్పాలని, ఏమీ లేదని ఘాటుగా పొంతనలేని సమాధానం ఇచ్చారు.ఆర్డీవో పర్మిషన్ తీసుకొని ఫోన్ చేయమన్న తహసీల్దార్ చేప్పారు.



యువతకు చదివే ఆయుధం :ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ - చిన్నంబావి

భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో యువతకు చదువే గొప్ప ఆయుధంగా భావించి విద్యార్థులు ఉన్నత చదువులు చదివి శాస్త్ర సాంకేతిక రంగాలల్లో రాణించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ చిన్నంబావి మండలం కమిటీ కన్వీనర్ శరత్ అన్నారు. మంగళవారం నూతన విద్యా సంవత్సరంలోకి అడుగుపెడుతున్న విద్యార్థిని, విద్యార్థులకు స్వాగతం పలుకుతూ పోస్టర్లను మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాల ప్రిన్సిపల్ లింగస్వామి చేతుల మీదుగా భారత విద్యార్థి ఫెడరేషన్ మండల కన్వీనర్ శరత్ విడుదల చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కొత్త ఉత్తేజంతో నూతన విద్యా సంవత్సరం తరగతులకు విద్యను అభ్యసించడానికి హాజరవుతున్న విద్యార్థులు ఈ ప్రపంచాన్ని మార్చాలంటే శక్తివంతమైన ఆయుధం చదువు ఒక్కటేనని నూరు పూలు వికసించెలా,వెయ్యి ఆలోచనలు సంఘర్షించాలని కోరారు. భారత విద్యార్థి ఫెడరేషన్ మండల కన్వీనర్ శరత్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు యశ్వంత్,మనోజ్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతలందజేత

నవతెలంగాణ -ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలోని ఐదవ వార్డు, ఇంద్రనగర్ నందు నిర్వహించిన నిర్వహించిన టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలలో విజేతలకు మంగళవారం బహుమతి ప్రధానం మొదటి బహుమతిగా 15000 , మరియు సీల్డు,దాత మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ ,రెండో బహుమతిగా 10,000 మరియు సీల్డు దాత పోషన్న అందించారు. ఇటి కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కొట్టంలో కాపురాలు.. దారిద్ర్యంలో పేదలు

- 30 లక్షల మందికి ఆవాసాలు, జాగాల్లేవ్..
- తెలంగాణ ప్రజాసంఘాల ఐక్యపోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

"తెలంగాణలో ఎక్కడ చూసినా పేదలు దారిద్ర్యంలో కొట్టుమిట్టాడుతూ కొట్టాల్లో కాపురాలు నెట్టుకొస్తున్నారు.. బడాబాబులకు వందల ఎకరాలు కట్టబెడుతున్న పాలకులు పేదలకు సొంత ఇంటి జాగా ఇవ్వాలంటే పోలీసుల చేత దాడులు చేయిస్తున్నారు" అని తెలంగాణ ప్రజాసంఘాల ఐక్యపోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య అన్నారు. పేదలకు సొంత ఇంటి జాగా, రెండు పడకల గదులు నిర్మించాలని కోరుతూ చేపట్టిన బస్సుజాత మంగళవారం వనపర్తి నుంచి నాగర్‌కర్నూల్ డిండి, చింతపల్లి మీదగా కొనసాగింది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు పడకల గదులు, కేంద్ర ప్రభుత్వం ప్రధాని ఆవాస్ యోజన పథకం కింద పేదలకు సొంత ఇంటిని నిర్మించి ఇస్తామని విస్మరించాయని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వే ద్వారా.. 30 లక్షల మందికి సొంతిల్లు, జాగాలు లేదని నివేదిక తేలిందని చెప్పారు. ఈ సంఖ్య దేశంలో చూస్తే కోట్లలో ఉంటుందన్నారు. ఒకవైపు పేదలు ఆవాసాలు లేక గుడిసెల్లో నివసిస్తుంటే.. ప్రధానమంత్రి మాత్రం రూ.467 కోట్లతో విలాసవంతమైన భవనం నిర్మించుకుంటున్నారని విమర్శించారు. ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్నామన్న ప్రధాని మోడీ.. తొమ్మిదెండ్ల కాలంలో ఒక్క ఇల్లయినా నిర్మించి ఇచ్చారా అని ప్రశ్నించారు. రెండు పడకల గదుల కోసం రాష్ట్రంలో 13 లక్షలు మంది దరఖాస్తులు చేసుకున్న విషయం గుర్తు చేశారు. ఇంటి నిర్మాణానికి గృహలక్ష్మి కింద రూ.మూడు లక్షలు మాత్రమే ఇస్తామనడం పేదోడి సొంతింటి కలను నీరుగార్చే విధంగా ఉందన్నారు. ఇచ్చే మూడు లక్షల కోసం కూడా గృహలక్ష్మి పథకంలో అనేక విధానాలు తీసుకొచ్చి తిరకాసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేవారు. సొంత జాగా, మహిళ పేరుతో రిజిస్ట్రేషన్ వంటివి ఉంటేనే గృహలక్ష్మి వర్తిస్తుందనడం దారుణమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 64 భూ పోరాట కేంద్రాల్లో లక్ష కుటుంబాలకుపైగా సొంత ఇంటిని ఏర్పాటు చేసుకోవడానికి గుడిసెలు వేసుకున్నారని వివరించారు. తల దాచుకోవడానికి 100 గజాల జాగా ఇమ్మని అడిగితే మహిళలపై పోలీసుల చేత చిత్రహింసలకు గురి చేస్తున్నారని



ఆగ్రహం వ్యక్తం చేశారు. పది రోజులుగా జరుగుతున్న బస్సు జాతాలో పేదల అనేక సమస్యలు తెలుసుకున్నామని చెప్పారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఆ సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమాన్ని తీవ్రం చేస్తామన్నారు. సమావేశంలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్, డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట రమేష్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు జంగారెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



భూ పోరాట కేంద్రాల్లోని గుడిసె వాసులకు స్థలాలు కేటాయించి పట్టాలివ్వాలి

వనపర్తి : రాష్ట్రంలోని 64 కేంద్రాల్లో భూ పోరాటాలు నిర్వహించి ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్న లబ్ధిదారులందరికీ ప్రభుత్వం 125 గజాల చొప్పున కేటాయింపులు చేసి పట్టాలు అందించాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్ వీరయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం వనపర్తి జిల్లా కేంద్రం మీదుగా నాగర్ కర్నూలు జిల్లా యంజాల్ కు బస్సుయాత్ర బయలుదేరి వెళ్ళింది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని భగీరథ విగ్రహం దగ్గర ఉండే టీ బ్రేక్ స్టాల్ దగ్గర తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర బస్సు యాత్ర బృందం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్ వీరయ్య మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఇండ్లు ,ఇండ్ల స్థలాలు ,డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధనకై 2023 జూన్ 18న ప్రారంభమైన బస్సు యాత్ర ఈరోజు జూన్ 27న రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం దగ్గర బస్సు యాత్ర ముగుస్తుందని తెలిపారు. ఈ బస్సు యాత్ర బృందంలో సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. సాగర్, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగారెడ్డి ,అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ , డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, వృత్తి దారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఆశయ్య, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు ఆనందు ,తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక వనపర్తి జిల్లా కన్వీనర్ పుట్ట ఆంజనేయులు ,జిల్లా నాయకులు జబ్బార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. రాజు, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేశ్వర చారి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మదన్, సిఐటియు నాయకులు డి. కురుమయ్య, ఐద్వా జిల్లా అధ్యక్షులు ఉమ,జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల, కవిత తదితరులు పత్రిక విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

ఉమ్మడి మండల విద్యార్థులకు క్విజ్ పోటీలు



నవతెలంగాణ- వీపనగండ్ల

భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆర్బిఐ ఆర్థిక అక్షరాస్యత పై ఆల్ ఇండియా క్విజ్ కాంపిటీషన్ అనే అంశం పైన ఉమ్మడి మండల స్థాయి పోటీలను ఐఓబి బ్రాంచ్ మేనేజర్ రవీందర్ బాబు ఆధ్వర్యంలో వీపనగండ్ల జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో పోటీలను నిర్వహించారు. ఈ క్విజ్ పోటీలో 13 పాఠశాలల నుంచి 28 మంది విద్యార్థులు హాజరయ్యారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అకాడమిక్ మ నీ టి రింగ్ అధికారి మహానంది హాజరై మాట్లాడారు ఈ పోటీలు విద్యార్థులకు ఉన్నటువంటి సృజనాత్మకను తీసేందుకు దూదపడతాయన్నారు పోటీల్లో పాల్గొన్న ప్రతి పాఠశాల కు 750 రూపాయలు చొప్పున పారితోషకం అందజేశారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ స్థానంలో జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ ఉన్నత పాఠశాల వారికి ఐదు వేల రూపాయలు అలాగే ద్వితీయ స్థానంలో జడ్పీహెచ్ఎస్ తూముకుంట వారికి 4000 మరియు తృతీయ స్థానంలో జడ్.పి. హెచ్.ఎస్ పెద్ద మార్వారికి 3000 రూపాయలు విజేతలుగా నిలిచి గెలుపొందారు ఈ విజేతలకు ఆర్.బి.ఐ నుండి నేరుగా విద్యార్థుల యొక్క ఖాతాలో డబ్బులు జమ చేస్తారని ఐఓబి బ్యాంకు మేనేజర్ రవీంద్రబాబు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మీద పాఠశాల బీచ్ పల్లి రాజు గురుమూర్తి సీఆర్పీలు వెంకటేష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

ఉన్నత పాఠశాల తనిఖీ

నవ తెలంగాణ- వీపనగండ్ల.

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఎంఆర్సి, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా మానీటింగ్ అధికారి అధికారి ఏ ఎం ఓ, మహానంది సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో పటణోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు ప్రతి పాఠశాలలో మూడు గ్రూపులుగా చేసి ధారాళంగా చదవడం, చదివిన దాన్ని అర్థం చేసుకోవడం ఆ తర్వాత విశ్లేషణ చేయడం వంటి అంశాలను అమలయ్యే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల దేవి నాగేశ్వరమ్మ ఉపాధ్యాయులు రాధా రాజ స్వప్న కృష్ణయ్య శేఖర్ మరియు సిఆర్పి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

అసంపూర్తిబడులు పూర్తి చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవ తెలంగాణ- ఆత్మకూరు

అమరచింత మండల పరిధిలోని చిన్న కడ్మూర్ గ్రామం లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను ఎస్ఎఫ్ఐ నాయకులు మంగళవారం సందర్శించారు .ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ ,జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ మాట్లాడుతూ.. పాఠశాలలో తెలుగు, హిందీ ఉపాధ్యాయులు లేరని బాలికలకు మూత్రశాల లేవని చాలామంది ప్రైవేట్ పాఠశాల వెళు న్నారని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు అవుతున్న మన ఊరి మన కార్యక్రమం కింద పాఠశాలకు మంజూరు అయినా పనులు ఇంకా పూర్తి కాలేదని కావున త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పాఠశాలలో చాలా పాఠశాల స్లీపర్లు లేరని విద్యార్థుల పాఠశాలలను శుభ్రం చేస్తున్నారని వారు ఆరో పించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు రమేష్, అరవింద్ ,రాకేష్ ,అనిల్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

కోచింగ్ కోసం దరఖాస్తుకు మరో ఐదురోజులే

వనపర్తి : షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు చెందిన రాష్ట్ర స్టడీసర్కిల్లో సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ (పదినెలల రెసిడెన్షియల్) కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఆఖరు తేదీ జూలై రెండవ తేదీయే అని స్టడీసర్కిల్ డైరెక్టర్ శ్రీధర్ తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 2300 మంది దరఖాస్తు చేసుకున్నారని అందులో అత్యధికంగా (174 మంది) నల్లగొండ జిల్లా నుంచి, వందకు పైగా మంది సూర్యాపేట (150), ఖమ్మం (130), కరీంనగర్ (103), నిజామాబాద్ (103) జిల్లాలనుంచి దరఖాస్తు చేసుకున్నట్లు, డెబ్బై కి పైగా దరఖాస్తులు భద్రాద్రి , జోగులాంబ, మహబూబ్ నగర్, మహబూబాబాద్, మంచిర్యాల, నాగర్కర్నూల్, పెద్దపల్లి, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్ జిల్లాల వచ్చాయని తెలిపారు. అతి తక్కువ దరఖాస్తు లు మేడ్చల్ (23), మెదక్ (28), జనగాం (30), యాదాద్రి (31) జిల్లాల నుంచి తమకు నమోదయ్యాయని తెలిపారు. రాత పరీక్షను హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్ లలో జూలై నెల 9 వ తేదీన నిర్వహిస్తామని తెలిపారు. 100 ప్రశ్నలు కలిగిన జనరల్ స్టడీస్ పరీక్ష, 40 ప్రశ్నలు కలిగిన సి-శాట్ పరీక్ష మొత్తం 140 ప్రశ్నలు కల ఈ పరీక్షను రాసేందుకు సమయం మూడు గంటలు అని తెలియజేశారు. రాత పరీక్షను అప్లై చేసిన అభ్యర్థులు తమకు అనుకూలమైన, ఎంపిక చేసుకున్న నగరము / పట్టణంలో రాయవచ్చునని తెలిపారు. ఈ పరీక్ష ద్వారా వంద మందిని ఎంపిక చేస్తామని, అందులో 75 సీట్లు షెడ్యూల్డ్ కులాల వారికి, 15 సీట్లు వెనుకబడిన తరగతుల వారికీ, 10 సీట్లు షెడ్యూల్డ్ తెగల వారికి కేటాయించడం జరిగిందనీ తెలిపారు. మొత్తంలో 33.33 శాతం మహిళలకు, 5 శాతం వికలాంగులకు చెందుతాయని తెలిపారు. అప్లై చేసుకోవాలని షెకు. స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీధర్ తెలిపారు.

రక్తదానం చేయండి-ప్రాణాలు నిలపండి

నవతెలంగాణ - వనపర్తి

రక్త దానం చేయడం వల్ల ఇతరుల ప్రాణాలను కాపాడిన వారమవుతామని, ప్రతి ఒక్కరు విధిగా రక్తదానం చేయాలని వనపర్తి డిపో మేనేజర్ జి.పరమేశ్వరి అన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మరియు సజ్జనార్ ఆదేశాల మేరకు మంగళవారం వనపర్తి బస్ డిపోలో డిపో మేనేజర్ జి. పరమేశ్వరి ఆధ్వర్యంలో మంగళ వారం స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ పెద్దమందడి మండలం మద్దిగట్ల కు చెందిన ఆర్టీసీ కార్మికుడు సుదాకర్ మహారాజ్ 53వ సారి, కుమార్ 34వ సారి స్వచ్ఛందముగా రక్తదానము చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్య, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ ఖాజా ఖుతుబుద్దీన్, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ అమర్, జిల్లా రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ రాజేందర్ కుమార్,పాలక వర్గ సభ్యులు గోనూరు యాదగిరి,నిస్వార్థ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పి. అరవింద్,రోడ్ రవాణా సంస్థ సహాయ మేనేజర్లు,రక్తనిధి కేంద్ర సాంకేతిక నిపుణులు లక్ష్మీపతి, తిరుపతయ్య, మహమూద్, నర్సులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

కొత్తకోట :కొత్తకోట, మదానపురం మండలాలలోని ప్రభుత్వ బాలుర,బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా సౌజన్యంతో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహనపై పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలలో కొత్తకోట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు తబసున్ సుల్తానా, నందిని ద్వితీయ స్థానంలో నిలిచారు. వీరికి మండల విద్యాధికారి కృష్ణయ్య, యూనియాన్ బ్యాంక్ మేనేజర్ స్రవంతి, ఆర్థిక అక్షరాస్యత శిక్షకురాలు శశికళ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సామాజిక అంశాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమాజంపై పూర్తి అవగాహన ఉండాలని అలాగే భవిష్యత్తు లక్ష్యం కలిగి ఉండాలని కోరారు. ఆడపిల్లలు కూడా అన్ని రంగాల్లో ముందుం డలని అలాగ వారిని ఉపాధ్యా యులు ప్రోత్సహించాలన్నారు. అనంతరం ఆర్థిక అక్షరాస్యత పరీక్షలో రెండో బహుమతి సాధించిన విద్యార్థులను గైడ్ టీచర్ మునిద్రమ్మ హెచ్ ఎం దేవని ప్రవీణ్ కుమార్ లు అభినందించారు.

వేగంగా పనులు పూర్తి చేయండి : కలెక్టర్



వనపర్తి : జిల్లాలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో మన ఊరు - మన బడి, రెండు పడకల గదుల ఇండ్ల నిర్మాణం, రోడ్ల విస్తరణ, సీసీ రోడ్లు, మిషన్ భగీరథ పనులపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన ఊరు - మన బడి కార్యక్రమం కింద చేపట్టిన పాఠశాలల పనులను వేగవంతం చేసి, 15 రోజుల్లో పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా 30 లక్షల లోపు ఉన్న పనులు ఆలస్యం చేయకుండా సత్వరమే పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా ఇంకా పెండింగ్ ఉన్న పనుల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొదటి విడతలో చేపట్టిన పనులు ఇంకా పూర్తి కాకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉప్పరీపల్లి పాఠశాలకు పెయింటింగ్ వేయడం లో నిర్లక్షం చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరగా పనులు పూర్తి చేయాలనీ ఇంజ నీరింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో చేపట్టిన రోడ్ల విస్తరణ పనులపై సమీక్ష చేస్తూ నాగర్ కర్నూల్ నుండి వనపర్తి రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, నాణ్యతలో లోపం లేకుండా చూడాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. వర్షాకాలం వస్తుందని రోడ్లు ముందుగానే పూర్తి చేయాలని అదేవిధంగా ఎక్కడైనా మరమ్మతు పనులు ఉంటే వాటిని సైతం త్వరగా పూర్తి చేయాలని సూచించారు. జడ్చర్ల, పాన్ గల్ వైపు గల రోడ్ల విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.గ్రామ పంచాయతీలలో చేపట్టిన సీసీ రోడ్లు, వైకుంఠ ధామం పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పెండింగ్ లో ఉన్న మిషన్ భగీరథ పైప్ లైన్ల పనులను త్వరగా పూర్తిచేసి ఇంటింటికి నల్లా నీరు అందించేందుకు కృషి చేయాలన్నారు. మక్తల్, కొత్తకోట ఇతర గ్రామాలకు తాగు నీరు సక్రమంగా సరఫరా అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని ఇప్పటికే పూర్తి అయిన వాటికి విద్యుత్ సరఫరా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్, ఈ.డబ్ల్యు. ఐ.డి.సి. రామ్ చంద్రమ్, టి. ఎస్. ఎం ఐడిసి. జైపాల్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈ.ఈ. మల్లయ్య, మిషన్ భగీరథ ఈ. ఈ. మేఘారెడ్డి,ఈ.ఈ. దేశ్యానాయక్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కిషోర్ రెడ్డి

నవ తెలంగాణ పెబ్బేరు



తెలుగుదేశం పార్టి అనుబంధ విభాగం అయిన (తెలుగు నాడు స్టూడెంట్స్ ఫెడరేషన్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వనపర్తి నియోజకవర్గమ్ పెబ్బేరు మండలం బూడిదపాడు గ్రామానికి చెందిన జనుపల కిషోర్ రెడ్డి ని నియమిస్తూ పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేష్వర్ ఉత్తర్వులు విడుదల చేశారు. కిషోర్ రెడ్డి గతంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ,జిల్లా అధ్యక్షులు గా, రాష్ట్ర ప్రచారా కార్యదర్శిగా, ప్రధాన కార్యదర్శి గా పనిచేశారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఇప్పుడు రెండో సారి ఎన్నికయ్యారు. తెలంగాణ ఉద్యమంలో వనపర్తి విద్యార్థి జేఏసీ కో కన్వీనర్ గా పనిచేసి ఉద్యమాన్ని ఉధృకతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఈ క్రమంలో చాలా పోలీస్ కేసులు ఎదుర్కున్నారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బధ్యతను ఇచ్చిన పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్కి, పోలీట్ బ్యూరో సభ్యులు రావుల చెంద్రశేఖర్ రెడ్డికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షులు రాములుకి రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందరికి నా ఎన్నికకు సహకరించిన వనపర్తి నియోజకవర్గ నాయకులకు అందరికి కృత్షతలు తెలిపారు.

రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలి

వనపర్తి : రైతులకు ప్రభుత్వం ప్రకటించినప్పటి నుండి లక్ష రూపాయలు అసలు వడ్డీతో సహా రుణమాఫీ చేయాలని రైతు సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి హర్ష ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి వ్యవసాయ మార్కెట్లు రైతు సంఘం ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పరమేశ్వరచారి మాట్లాడుతూ రైతులకు వానాకాలం సీజన్ ప్రారంభమై పెట్టుబడులకు చేతిలో డబ్బులు లేక ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల దగ్గర అధిక వడ్డీలకు పెట్టుబడులకు అప్పులు చేసే పరిస్థితి ఏర్పడుతున్నందున గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు గతంలో ఎలక్షన్ల ముందు రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని చెప్పి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నాలుగు దఫాలుగా రుణమాఫీ చేస్తానని మాట మార్చి 25000. 50,000. 75000. 100000 నేటి వరకు కొందరికి 50 వేల రూపాయల వరకు మాత్రమే రుణమాఫీ చేయడం జరిగినది ప్రభుత్వం లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తాది కదా అని రైతులు బ్యాంకులో సరైన టైంలో రెన్యువల్ చేసుకోక అధిక వడ్డీలు పేరుకుపోయి రైతులకు బ్యాంకుల్లో పెట్టుబడులకు అప్పులు ఇవ్వక రైతులు ప్రైవేటు వ్యాపారుల దగ్గర పెట్టుబడులకు అధిక వడ్డీలకు అప్పులు చేస్తూ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నది మాటల్లో మాత్రం గొప్పలు చెబుతోందన్నారు. కానీ ఇప్పటికైనా ప్రభుత్వం రైతు సమస్యలనుగుర్తించి రైతులకుఇచ్చిన మాట ప్రకారం గా100000 అసలు ప్రకటించినప్పటి నుండి వడ్డీ తో సహా రుణమాఫీ చేస్తే రైతులు బ్యాంకులో పెట్టుబడికి లోను తీసుకునే అవకాశం ఉంటుంది కాబట్టి తక్షణమే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు శ్రీనివాసులు నరసింహ వెంకటయ్య రాములు చిన్నయ్య బాలస్వామి మధు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకురావాలి



పెబ్బేరు : వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ అన్నారు. మంగళవారం పెబ్బేరు మండలం, టౌన్ లో ఉన్న నాయకులను అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు కలిశారు. . అందులో భాగంగా నూతనంగా ఎన్నికైన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. . వారితోపాటు యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన సాయి గౌడ్, పెబ్బేర్ టౌన్ అధ్యక్షులుగా ఎన్నికైన వెంకట్ రాములు యాదవును అభినందించారు. . ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ, వనపర్తి రాజకీయాలపై, పార్టీలపై, అఖిలపక్ష ఐక్యవేదిక పై, ఇక్కడ ఉన్న మా నాయకులకతో చర్చించడం జరిగిందన్నారు .అలాగే రాహుల్ గాంధీ సమక్షంలో మాట్లాడి నూతనంగా పార్టీలోకి వచ్చే నాయకులు, పార్టీలోకి వచ్చే కార్యకర్తలను సాదరంగా ఆహ్వానిస్తున్నామని ఈ సందర్భంగా పేర్కన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ అక్కి సుశీల, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు వెంకటరాముడు యాదవ్, రామన్ గౌడ్, శ్రీనివాసులు, నాగరాజు, అఖిలపక్ష ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు జానంపేట రాములు, బొడ్డుపల్లి సతీష్ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయి గౌడ్, హనుమంత రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఆహార మితమే ఆరోగ్యకరం

వనపర్తి : ఆహారం మితంగా తీసుకోవడం ద్వారానే ఆరోగ్యకరంగా ఉంటామని పి ఓ టి డాక్టర్ మంజుల అన్నారు. వనపర్తి జిల్లా ఎం ఎల్ పి హెచ్ డాక్టర్ల రివ్యూ సమావేశం స్థానిక మీటింగ్ హాల్లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈట్ రైట్ టూల్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మంజుల మాట్లాడుతూ ఏ విధమైన ఆహారాన్ని ఆరోగ్యకరమైనవో తెలుసుకోవాలన్నారు. వివిధ రకాల ఆహార పదార్థాలను ఏఏ మోతాధిలో ఎంతెంత తీసుకోవాలో శిక్షణలో వివరించారు. ఆహారంలో ఉపయోగించే వివిధ పదార్థాల నాణ్యతను నిర్ధారించుకోవడాన్ని ఆమె సూచించారు. జన ఆరోగ్య సమితికి సంబంధించినటువంటి రెండు మోడల్స్ గురించి వివరించారు. జన ఆరోగ్య సమితి సమన్వయ కమిటీ సమావేశం ప్రతి 15 రోజులకు ఒకసారి నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్క హెల్త్ వెల్నెస్ కమిటీ పనితీరును అవసరాలకు పరిష్కరించుకునేందుకు జాస్ కమిటీలు ఉపయోగపడతాయని తెలిపారు. ఇందులో భాగంగా వచ్చే నిధులను కమిటీ పర్యవేక్షణలో రోగుల సేవలకు సంబంధించిన అభివృద్ధి చర్యలకు ఉపయోగించుకోవాలని అన్నారు. రాబోయే రోజులలో 98 రకాల మందులను సెంటర్లో అందుబాటులో ఉంచుతారని, 14 రకాల పరీక్షలను సెంటర్ స్థాయిలోనే చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామచంద్రరావు, పిఓఎన్సిడి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, పి ఓ టి బి డాక్టర్ ఏ శ్రీనివాసులు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, డాక్టర్ పరిమళ, డిఐఓ డాక్టర్ మంజుల, శ్రీ సాయి రెడ్డి డిస్టిక్ ఎన్సిడి కోఆర్డినేటర్ మహేష్ అశోక్, జిల్లాలోని ఎం ఎల్ పి హెచ్ లు పాల్గొన్నారు.

దక్షిణ తెలంగాణ పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చిన్న చూపు

- జోగులాంబ బ్యారేజ్ సాధన సమితి నాయకులు పెరుమాళ్ళ శ్రీనివాస్, పెద్ద మల్లయ్య, కాశన్న యాదవ్.

నవతెలంగాణ - చిన్నంబాయి



దక్షిణ తెలంగాణకు సాగునీటిలో అన్యాయం జరుగుతుందనీ, ఉత్తర తెలంగాణపై ఉన్న ప్రేమ దక్షిణ తెలంగాణపై లేదని, శ్రీశైలం ప్రాజెక్టు మునక లో నిర్వాసితులుగా 67 గ్రామాలను సర్వం కోల్పోయిన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు న్యాయంగా దక్కాల్సిన, జీవో 98 ఉద్యోగాలు, తాగు, సాగు నీటి వాటా దక్కడం లేదని పునరావాస పరిహారంలోనూ నాటి ప్రభుత్వాలు మోసం చేశాయని, పలుసార్లు హామీలు ఇచ్చిన ప్రభుత్వాలు నిర్వాసితుల గోడు పట్టించుకున్న పాపాన పోలేదని దక్షిణ తెలంగాణ పై వివక్షత కనబరిస్తే వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారని జోగులాంబ (వెల్టూరు గుందిమల్ల) బ్యారేజ్ సాధన సమితి నాయకులు పెరుమాళ్ళ శ్రీనివాస్, మాదాసి కురువ పెద్ద మల్లయ్య,మధుగం కాశన్న యాదవ్ లు ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. మంగళవారం చిన్నంబాయి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దక్షిణ తెలంగాణలో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు అయిన జోగులాంబ (వెల్టూరు గొందిమల్ల) బ్యారేజ్ నిర్మాణానికి మూడేళ్ల క్రితం అక్టోబర్ 5 వ తేదీ 2020 న బ్యారేజ్ నిర్మిస్తామని ప్రకటించిన రాష్ట్రం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వచ్చే ఎన్నికల నాటికి బ్యారేజ్ నిర్మాణానికి బడ్జెట్ కేటాయించి పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. గత నాలుగు దశాబ్దాలుగా ఉమ్మడి పాలమూరు జిల్లాలో శ్రీశైలం ప్రాజెక్టులో ముంపుకు 67 గ్రామాలు గురి అయితే, అలంపూర్, కొల్లాపూర్ ఉభయ నియోజకవర్గాల్లో 52 గ్రామాలు ముంపుకు గురై సర్వస్వం కోల్పోయిన పై నియోజకవర్గాలు అభివృద్ధికి నోచుకోలేదని ఉభయ నియోజకవర్గాలను అభివృద్ధిలోకి తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, సాగు, త్రాగునీరు, రోడ్లు, విద్య వైద్యంలో వెనుకబడిన ఈ ప్రాంతాలను కలుపుతూ వెల్టూరు- గుందిమల్ల బ్యారేజ్ కం రోడ్ బ్రిడ్జి నిర్మాణంతో పాటు ఉభయ నియోజకవర్గంలో నిర్వాసితులకు న్యాయంగా దక్కాల్సిన విద్య వైద్యం విషయంలో నూతన పాలిటెక్నిక్ కళాశాలలు, వంద పడకల హాస్పిటల్ ఏర్పాటు, నిర్వాసితుల కోసం హామీ ఇచ్చిన జీవో 98 ను పూర్తిస్థాయిలో అమలుపరిచి అర్హులైన కుటుంబాలకు ఇంటికి ఒక ఉద్యోగం ఇచ్చి న్యాయం చేయాలని, ప్రభుత్వ ఐటీఐ లతో పాటు కేంద్ర ప్రభుత్వ సంస్థలైన బీడీఎల్, బీహెచ్ఈఎల్ లాంటి కంపెనీని ఈ ప్రాంతంలో నెలకొల్పి నిర్వాసితులకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రాలలో కృష్ణా నదిపై నూతన ప్రాజెక్టుల నిర్మాణానికి అడ్డుగా ఉన్న కేంద్ర బిజెపి ప్రభుత్వం విడుదల చేసిన కృష్ణ నీటి యాజమాన్య హక్కులను తొక్కి పట్టి నూతనంగా నిర్మించే ప్రాజెక్టులకు అడ్డంకిగా మారిన గెజిట్ ను కేంద్ర బిజెపి ప్రభుత్వం తొలగించాలని లేదంటే వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపికి ఓట్లు పడవని అన్నారు.పై రెండు నియోజకవర్గాలను కలుపుతూ రాష్ట్ర లేదా జాతీయ రహదారుల నిర్మాణాలు సహితం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. సాగునీటిలో దక్షిణ తెలంగాణకు అన్యాయం జరగకుండా, దక్షిణ తెలంగాణకు ఉమ్మడి జిల్లాలైన పాలమూరు, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలకు సుమారు 50 లక్షల ఎకరాలకు, వాట నీళు మరియు వరద జలాలు సుమారు 150 టిఎంసిల సాగునీరు అందించే ఏకైక ప్రాజెక్టుగా వెల్టూర్- గుందిమల్ల రోడ్డు కం బ్యారేజ్ నీ మరో కాళేశ్వరం మాదిరిగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి వచ్చే ఎన్నికలలోపు శంకుస్థాపన చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చంద్రమోహన్,వెంకటేష్, తిరుపతి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
బుధవారం 28 జూన్ 2023

ఇండ్ల స్థలాలిచ్చే వరకు పోరాడుతాం

• ప్రజా సంఘాల పోరాట రాష్ట్ర కన్వీనర్ వీరయ్య



నవతెలంగాణ -వంగూరు

పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాడుతామని, పేదల సొమ్ము పేదలకు ఇవ్వడానికి అధికారులు పాలకులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజా సంఘాల పోరాట రాష్ట్ర కన్వీనర్ వీరయ్య ప్రశ్నించారు. మంగళవారం మండలంలోని దిండి, చింతపల్లి గ్రామానికి బస్సుయాత్ర చేరుకొని వారు మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో లక్ష కుటుంబాలు పూర్తిగా ఇండ్లు లేని వారు గుడిసెలు వేస్తే ఆయా గ్రామాల్లో ఉండే పెత్తందారులకు మేలు జరగాలని ఉద్దేశంతో పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నార న్నారు. చింతపల్లిలో ఉన్న 11 ఎకరాల 20గుంటల పొలాన్ని పేదలకు పంచేవరకు పోరాటాలకు సిద్ధం కావాలని వారు సూచించారు. ఇప్పటికే 64 మండలాలలో సర్వేలు చేసి పేదలకు అన్యాయం జరిగే వరకు పోరాటాలకు సిద్ధమై బస్సుయాత్రతో తమ ముందుకు వచ్చామన్నారు. అదేవిధంగా దళితులకు మూడెకరాల భూమి కేజీ టు పీజీ ఇంటికో ఉద్యోగం యువతకు ఉద్యోగ భృతి అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ.. మండలంలో కిష్టంపల్లితండా, దిండి, చింతపల్లి, కోనాపూర్, వెంకటాపూర్, ఉల్పర గ్రామాల్లో ప్రభుత్వం సంవత్సరాల తరబడి ఇళ్లస్థలాలకు స్థలాన్ని సేకరించి పేదలకు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. వెంటనే ఈ గ్రామాల్లో పేదలకు ఇండ్ల స్థలాలు చూపించాలని పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సాగర్, రజక వృత్తి సంఘం రాష్ట్ర కార్యదర్శి కాశయ్య, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్‌బాబు, మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లు, లక్ష్మి, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోటా రమేష్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పర్వతాలు, వ్య.కా.స జిల్లా అధ్యక్షుడు చింత ఆంజనేయులు, కార్యదర్శి నరసింహ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీను, ఐద్వాజిల్లా కార్యదర్శి కంది కొండగీత, నిర్మల, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేశ్యానాయక్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివవర్మ, జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి, కేవీపీఎస్ జిల్లా నాయకులు జగన్, వెంకటయ్య, అశోక్, శివరాములు పాల్గొన్నారు.

విద్యతోపాటు నైతిక విలువలు కల్గిఉండాలి

నవ తెలంగాణ- కందనూలు

విద్యార్థులు చదువుతోపాటు సమాజ సేవా కార్యక్రమంలో పాల్గొంటూ, నైతిక విలువలు కలిగి ఉండాలని నైతిక విప్లవవాది ఈదర గోపీచంద్ అన్నారు. మంగళవారం జెడ్పీబాలికల పాఠశాలలో వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ గాంధీస్మారక నిధి హైదరాబాద్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడు తూ నేటి సమాజంలో విద్యార్థుల పాత్ర ఎంతో గణనీయమైనదని, చక్కటి అలవాట్లను అవలంబించాలన్నారు. విద్యతోపాటు క్రీడలలో పాల్గొనాలని, శరీరానికి ఎంతో ఉపయోగపడుతుందని, మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వం విద్యార్థులకోసం చక్కటి వసతులు కల్పిస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని తమ జీవితాలు స్థిరపడాలన్నారు. మహాత్మాగాంధీ సిద్ధాంతాలను నేటి సమాజంలో ఉపయుక్తమైనవని వాటిని గ్రామస్థాయి వరకు వి ద్యార్థు లు తీసుకువెళ్లి సమసమాజ నిర్మాణానికి తోడ్పడాలన్నారు. మహాత్మగాంధీ చేసిన సత్యాగ్రహాలు యావత్ ప్రపం చానికి మార్గదర్శకమన్నారు. స్వాతం త్ర సాధనకై త్యాగాలు చేసిన మహనీయుల స్మరిస్తూ వారి ఆశయ సాధనకు మన వంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నిర్మల, వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవీ రామకృష్ణ, కార్య దర్శి సంపత్‌కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్‌ల పంపిణీ



నవ తెలంగాణ- బిజినేపల్లి

మండలంలో వడ్డేమాన్ జిల్లా ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాలలోని విద్యార్థులందరికీ దాతలు డీలర్ రాజేష్, శ్రీనివాసులు, విష్ణువర్ధన్ రెడ్డి కలిసి 6-10 వరకు చదువుతున్న వారందరికీ నోట్‌బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాతలను అభినందిం చారు. అలాగే డీలర్ రాజేష్ మాట్లాడారు.. విద్యార్థులు బాగా చదువుకోవాలని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జగత్‌చంద్రయ్య, మనోహర్‌రెడ్డి, చిన్న కృష్ణారెడ్డి, చెన్నయ్య, సత్యనారాయణ, ఆర్ వెంకట్, రాము తదితరులు పాల్గొన్నారు.

పదోతరగతి విద్యార్థిపై కత్తితో దాడి



ఉప్పునుంతల : పదోతరగతి చదువుతున్న విద్యార్థిపై అదే పాఠశాలలో 9వ తరగతి చదు వుతున్న విద్యార్థి కత్తితో దాడి చేసి గాయపరిచిన సంఘట న ఉప్పునుంతల మండల కేం ద్రంలోచోటు చేసుకుంది. వివ రాల ప్రకారం నరేష్, కార్తీక్, రవి తేజ అనే ముగ్గురు విద్యార్థులు బీసీ వసతిగృహంలో రాత్రి భోజనం చేసి సోమవారం రాత్రి తొమ్మిదిగంటల సమయంలో ఇంటికి వస్తున్నారు. మార్గమధ్యలో గ్రంథాలయం ముందు రాము, చరణ్ అనే వ్యక్తులు వా రిని అడ్డుకు న్నారు. ఇద్దరు ఘర్షణ పడ్డారు. 9వ తరగతి చదువుతున్న రాము తమ చెల్లెను ప్రేమించమని వెంటపడుతున్నావు ఎందుకు అంటూ.. పదోతరగతి చదువు తున్న నరేష్ అనే వ్యక్తిపై కత్తితో దాడిచేసి తీవ్రంగా గాయపరి చాడు. బాధితుడి అచ్చంపేట ప్రభు త్వాస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించా రు. బాధితుడి తల్లి లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు దాడి చేసిన రాము, చరణ్‌లపై ఐపీసీ సెక్షను 307, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పోలీసులు నమోదు చేశారు.

పిల్లలకు నాణ్యమైన గుడ్లు ఇవ్వాలి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

అంగన్వాడీ సెంటర్లో చదువుకుంటున్న చిన్నపిల్లలకు సరఫరా అయ్యే గుడ్లు చిన్నవిగా ఉండడంతో ఎవరు అడగరని అనుకున్నారా..ఇది సరైన విధానం కాదని అంగన్వాడీ సూపర్వైజర్‌పై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లలకు నాణ్యమైన గుడ్లు ఇవ్వాలని అంగన్వాడి అధికారులకు సూచించారు. మండలంలోని బావాజీపల్లిలో మంగళవారం ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి స్థానిక అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన ఆకస్మిక కంగా తనిఖీ చేశారు. ఆయనతోపాటు బీఆర్ఎస్ నాయకులు నాగేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

నాణ్యతతో పనులు చేపట్టాలి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

నాణ్యతతో పనులు చేపట్టాలని ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి సదర్ కాంట్రాక్టర్‌కు సూచించారు. మండలంలోని బావాజీ పల్లిలో మంగళవారం ఎస్సీ కాలనీలో రూ. 3 లక్షల 50 వేల జెడ్పీ నిధులతో సీసీరోడ్డు పనులకు ఎంపీపీ రవీం ద్రనాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ దయాకర్ రెడ్డిలు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. గ్రామంలో వేసే సీసీరోడ్డు పనులకు నిధు లు మంజూరి చేసిన జెడ్పీటీసీ దయాకర్‌రెడ్డికి, ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వీరయ్య, బీఆర్ఎస్ నాయకులు నాగేందర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ పరుశవేది, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.



కష్టపడి చదివి ఉన్నస్థాయికి ఎదగాలి

పెద్దకొత్తపల్లి : ప్రతి విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తల్లిదండ్రుల పేరు ప్రతిష్టలు తేవాలని క్లాస్‌మెట్ క్లబ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సోమిశెట్టి విమల రాజశేఖర్ విద్యార్థులకు సూచించారు సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ఉన్నత పాఠశాలలో 2022 -2023 పదోతరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతిగా 1116 రూపాయలు ప్రోత్సాహక మెడల్స్‌ను అందజేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు క్రమశిక్షణనేర్పిన ప్రధాన ఉపాధ్యాయుడికి ఉపాధ్యాయులకు శాలువాతో ఆమె సన్మానించారు. క్లాస్‌మెట్ క్లబ్ రాష్ట్ర అధ్యక్షుడు దర్శి రాజయ్య మాట్లాడుతూ.. క్లాస్ మెట్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాల గురించి, ప్రతిభ గలిగిన విద్యార్థుల చదువులను కొనసాగించడానికి క్లాస్‌మెట్‌క్లబ్ దాతల సహకారంతో ఆర్థికంగా సహాయపడుతుందని అన్నారు. ప్రధానోపాధ్యాయు లు యాదగిరి, ఉమాదేవి, లత, నర్సింహ్మ, శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ రావు, సందీప్‌రావు, ఉపాధ్యాయులు వెంకటస్వామి, నాగపురిచంద్రశేఖర్, నందీశ్వర్, మేరీ సునీలా, షాహిన్‌బేగం, ప్రమీల, వెంకట స్వామి గౌడ్, సరళాదేవి పాల్గొన్నారు.



గ్రూప్ -4 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

• కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నవతెలంగాణ -కందనూలు



జిల్లాలో జులై 1న నిర్వహించే గ్రూప్-4 పరీక్షలను పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ పరీక్షల నిర్వహణ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత కార్యాలయ సముదాయ సమావేశంలో కలెక్టర్ పి ఉదయ్‌కుమార్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 16,637మంది అభ్యర్థులు గ్రూప్-4 పరీక్షలను రాస్తున్నందున వారికి కోసం జిల్లాలోని 50 పరీక్ష కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ తెలిపారు. పేపర్ 1 ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, పేపర్ 2 మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 15 నిమిషాల ముందుగానే గేట్లను మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఐడీకార్డ్స్, హాల్‌టిక్కెట్‌లు లేకుండా అభ్యర్థులను అనుమతించవద్దని సూచించారు. అభ్యర్థులు బూట్లు, బెల్ట్, ఎలక్ట్రానిక్ పరికరాలు ధరిస్తే పరీక్షా కేంద్రాల్లోకి అనుమ తించరాదని ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలతో లైవ్ టెలీకాస్ట్ ద్వారా రికార్డు చేయాలని ఆదేశించారు. 50 పరీక్ష కేంద్రాల్లో కొనసాగే పరీక్షల ప్రక్రియను జిల్లా కేంద్రం నుంచి నేరుగా ప్రత్యక్షంగా పరీక్షించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలను చీఫ్ సూపరింటెండెంట్లు, లైజన్ అధికారులు ముందుగా సందర్శించి తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఫ్యాన్లు, ఫర్నిచర్, సీసీ కెమెరాల పనితీరును పర్యవేక్షించాలన్నారు. పరీక్షలు జంబ్లింగ్ పద్ధతిన నిర్వహించనున్నందున అభ్యర్థులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. పరీక్ష సమయం ముగిసే 15 నిమిషాల ముం దు అభ్యర్థి ఎడమ వేలిముద్ర నామినల్ రోల్‌పై తీసుకోవాలని సూచించారు. 396 మంది దివ్యాంగులు పరీక్షలకు హాజరు కానున్నారని, దివ్యాంగులకు భవనంలోని కింది ఫ్లోర్‌లో ఉన్న గదులను కేటాయించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నందున సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని, అభ్యర్థులను తనిఖీ చేసి పరీక్ష కేంద్రాల్లోకి పంపాలన్నారు. నాగర్‌కర్నూలు పట్టణంలో 18 పరీక్షా కేంద్రాలు,పెద్దకొత్తపల్లిలో 1, బిజినపల్లిలో 3, బల్మూరులో 2, అచ్చంపేటలో 8, కల్వకుర్తిలో 11, వెల్దండలో 1 తెలకపల్లిలో4, తిమ్మాజీపేటలో 2, పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు, పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా పారద ర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎస్‌మోతిలాల్, ఏఎస్పీ ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్‌రావు, జిల్లా అధికారులు, ఆర్డీవోలు చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్మెంటల్ అధికారులు, రూట్ ఆఫీసర్లు, లైజన్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు ఉన్నారు.

పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

• కలెక్టర్ పి ఉదయ్ కుమార్



నవతెలంగాణ- కందనూలు

వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి ఉదయ్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం ఐడీవోసీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ఆర్డీవోలు డీటీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సంబంధించిన ఓటరు జాబితా రూపొందించుట, బీసీలకు ఇచ్చే లక్ష రూపాయల పథకం, హరిత హారం, గొర్రెల పంపిణీ, పోడు భూముల పట్టాల పంపిణీ, ప్రభుత్వ ఉత్తర్వు 58, 59 దరఖాస్తుల పరిష్కారం, నిరుపేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ, ధరణి తదితర అంశాల అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాపై మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తిని ఓటరు జాబితాలో పేరు నమోదు చేయించాలని, దివ్యాంగులను గుర్తించి ఓటరు జాబితాలో పేరు ఉండేవిధంగా నమోదు చేయించాలని సూచించారు. జనాభా ప్రాతిపదికన ఓటరు జాబితా ఉండాలని తప్పులకు అవకాశం లేకుండా బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో ప్రతి ఇల్లు తిరిగి నివేదిక ఇచ్చే విధంగా చూడాలన్నారు. బీఎల్‌వోలకు ఇవ్వాల్సిన రెమ్యూనరేషన్ ఎక్కడ ఎవరికి పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. ఎక్కడైనా ఇంకా బిల్లులు పెండింగ్ ఉంటే వెంటనే తెలుపాలని సూచించారు. ప్రతి బూత్ లెవెల్ ఆఫీసర్‌కు తనకు రావలసిన రెమ్యూ నరేషన్ అకౌంట్ ద్వారా జమ చేయాలనీ ఆదేశించారు. బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఫారం 6, 7, 8 వినియోగంపై పూర్తి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ సారి ఇంటి నుండి ఓటు వేసే అవకాశం ఎన్నికల కమిషన్ కల్పిస్తుందని, అయితే సదరు వ్యక్తి లేవలేని, నడువ లేని స్థితిలో ఉండాలని అలాంటి వారికి ధృవీకరణ చేసి ఇంటి నుంచి ఓటు వేసేవిధంగా అవకాశం కల్పించాలన్నారు. వెనక బడిన తరగతుల కులవృత్తుల వారికి వందశాతం సబ్సిడీపై ఇచ్చే లక్ష రూపాయల పథకానికి ప్రతి నెల 15న కొంతమంది కి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. దీని కొరకు వచ్చిన దరఖాస్తులను మండల అభివృద్ధి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత ఉన్న వారి జాబితాను మండలాలవారీగా 4లోగా ఇవ్వాలని ఆదేశించారు. హరితహారంపై మాట్లాడుతూ.. ఇప్పుడు వరకు జిల్లాలో హరితహారం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని అభినందించారు. ఈసారి సైతం అదే ఉత్సాహంతో హరితహారం కార్యక్రమాన్ని సకాలంలో పూర్తి చేయాలని తెలియజేశారు. రెండోవిడత గొర్రెల పంపిణీపై సమీక్ష నిర్వహిస్తూ జిల్లా నుంచి 20 వేల యూనిట్లు గ్రౌండ్ చేయాల్సి ఉంటుందని ఇప్పటి వరకు 24 యూనిట్లు గ్రౌండింగ్ చేయగా ప్రస్తుతం మరో 624కు డబ్బులు వచ్చాయన్నారు. వాటిని మండల ప్రత్యేకాధికారులు లబ్దిదారులను వెంట తీసుకు వెళ్లి వారికి నచ్చిన గొర్రెలను తీసుకొచ్చి యూనిట్లు గ్రౌండింగ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ 30నుంచి పోడు పట్టాల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. దీనికి సంబంధించి లబ్దిదారుల జాబితా గిరిజన సంక్షేమ అధికారి నుంచి తీసుకోవాలని పోడు పట్టాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుపేదలకు ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం కొరకు జిల్లాలో 69.30 ఎకరాల స్థలాన్ని ఆయా మండలాల్లో గుర్తించడం జరిగిందని వీటి పంపిణీ కొరకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు తీసుకొని రిజర్వేషన్ వారీగా అర్హులైన నిరుపేదలకు లక్కీ డీప్ ద్వారా కేటాయించేందుకు గుర్తించిన స్థలంలో డీటీసీపీ నిబంధనల ప్రకారం లేఅవుట్లు చేయించాలని తాసిల్దార్లను ఆదేశించారు. ధరణి పోర్టల్‌కు సంబంధించి ఆర్డీవో లెవల్లో ఉన్న పెండింగ్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించి పంపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్ మోతీలాల్, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీఓలు తదితరులు ఉన్నారు.

ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్‌ను సద్వినియోగంచేసుకోవాలి



నవ తెలంగాణ- తెలకపల్లి

ఈ నెల 2న ప్రదేశ్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్‌లో పాల్గొని బహుమ తులు పొందాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగం శశిధర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సీఎల్ ఆర్ విద్యాసంస్థకు చేరుకున్నవారు కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ.. 16 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాలలోపు యువతీ యువకులు ఈ కాంపిటీషన్లో పాల్గొనాలని కోరారు. ఈ క్విజ్ కాంపిటీషన్లో భారత దేశ చరిత్ర, తెలంగాణ చరిత్ర మొదలగు వాటిపై ఆన్లైన్లో క్విజ్ ఉంటుందని యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి అర్థం రవి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బిల్లకంటి శ్రీకాంత్‌రావు, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి మద్దెల చంటి, అహ్మద్, జనరల్ సెక్రటరీ మిద్దె మల్లేష్, తెలకపల్లి అధ్యక్షులు సంతోష్ రావు, వార్డు సభ్యులు బి రాముడు, అల్వాల తిరుపతయ్య, తెలకపల్లి యూత్ నాయకులు లక్ష్మణ్, మహేష్ గౌడ్, మల్లేష్, సొంటె చందు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన మారేపల్లి విద్యార్థినులు

తిమ్మాజిపేట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన క్విజ్ పోటీలలో మండలంలోని మారేపల్లికి చెందిన విద్యార్థినులు ఆర్బిఐ హైదరాబాద్ వారిచే ఆర్థిక అక్షరాస్యత పై ఆల్ ఇండియా క్విజ్ పోటీలను నిర్వా హకులు నిర్వహించారు. మండలంలోని ఆయా ఉన్నత పాఠశాలలో ప్రతి పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు పాల్గొనే విధంగా అవకాశం కల్పించారు. తిమ్మాజిపేటలో నిర్వహించిన పోటీలలో మారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అను, అనుష్క ప్రథమ బహుమతి గెలు చుకున్నారని హెచ్‌ఎం సత్యనా రాయణ శెట్టి తెలిపారు. ప్రథమ బహుమతి కింద 5వేల పారితోషికంతో పాటు ప్రశంస పత్రాలను అందజేసినట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వెల్దండ: అనారోగ్యంతో బాధ పడుతూ ఇటీవలే ఆపరేషన్ చేయిం చుకున్న మాజీ ఎంపీటీసీ చెరుకూ రు గ్రామానికి చెందిన మాజీ ఎంపీ టీసీ భీమయ్యగౌడ్‌ను మంగళ వారం బీఆర్ఎస్ మండల నాయకు లు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరామర్శిం చిన వారిలో మాజీ ఎంపీపీ జయప్రకాష్, మండల అధ్యక్షుడు భూపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అలీ, నాయకులు జంగయ్య తదితరులు ఉన్నారు.

పేదలకు ఇండ్లస్థలాలు పంపిణీ చేయాలి

• సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. దశరథం నాయక్

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ ఇండ్లు కట్టించాలని, ఇల్లు లేని వారికి ఇండ్ల స్థలాల పట్టాలాలుపంపిణీ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత మూడురోజులుగా మండల పరిధిలోని పెద్దకార్‌పాములలో సర్వేను నిర్వహించామని ఇల్లులేని వారిని గుర్తించి వారిచేత దరఖాస్తులు రాయించి నేడు తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులను అందించినట్లు తెలిపారు. పెద్దకార్‌పాములలో దాదాపుగా 20ఏళ్ల క్రితం పేదలకు ఇళ్లస్థలాల పంపిణీకోసం సర్వేనెంబర్ 301, 302 సర్వే నెంబర్లలో 19ఎకరాల 14గుంటలు ప్రభుత్వం కొనుగో లు చేశారని పేదలకు నేటికీ పట్టాల పంపిణీ చేయకుండా వదిలేశారని ఆ ప్రభుత్వ స్థలంలో కొంతభాగంలో విజయ డైరీ, అంగన్వాడీని నిర్మించారని, ప్రస్తుతం మిగిలి ఉన్నస్థలంలో పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి ఇంటి నిర్మాణం కై మూడు లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వీటితోపాటుగా చిన్నకొత్తపల్లి, కొత్తయాపట్ల, పాతయాపట్ల గ్రామాల్లో ఇళ్లస్థలాలు పంపిణీ భూమి సేకరించి ఏళ్లుగడుస్తున్నా పేదలకు ఇళ్లస్థలాలు పంపిణీ చేయకపోవడం పాలకులు అధికారుల నిర్లక్ష్యమేనని ఆయన దుయ్యబట్టారు. 30సంవత్సరాలు గడుస్తున్నా చాలామంది ఉమ్మడి కుటుంబాల్లోనే ఒకటేఇంట్లో రెండు మూడు కుటుంబాలు నివాసం కొనసాగిస్తున్నారని, పేదలకోసం సేకరించిన భూమిని ఇండ్ల పట్టాలు ఇవ్వడంలో అధికారులు కానీ రాజకీయ నాయకులు నిర్లక్ష్యం వహించారని ఇప్పటికైనా స్పందించి వెంటనే పంపిణీ చేయాలన్నారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా పెద్దఎత్తున పేదలు సమీకరించి ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు పెబ్బేటి శంకర్, కేవీపీఎస్ జిల్లా నాయకులు మద్దిలేటి, బేడ బుడగ సంఘం నాయకులు కృష్ణయ్య, రాష్ట్ర రజక వృత్తిదారుల సంఘం కమిటీ సభ్యు లు మొగలి నాగరాజు, చెన్నయ్య, శివ, కృష్ణయ్య, యాదయ్య, గాలయ్య పార్వతమ్మ, రేణుక పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : పేదలందరికీ ఇళ్ల స్థలాలివ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి ఈశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన సందర్శించి మాట్లాడారు.. సర్వేనెంబర్ 22, 27లలో 14 ఎకరాల 36 గంటల భూమి 2006 సంవత్సరంలో ప్రభుత్వం ఇళ్ల స్థలాల కోసం కొను గోలు చేసిందని, గ్రామంలో ఇళ్ల స్థలాలు లేని పేదలందరికీ పంపిణీ చేయా లని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పేదలందరికీ ఇండ్లు స్థలాలు ఇస్తామని చెప్పి రాష్ట్రముఖ్యమంత్రి అనేక సందర్భాల్లో చెప్పడం జరిగిందన్నారు. కానీ నేటికీ అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. అర్హునవారికీ స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో రాజు, అఖిల, రఫీ, శివ, అంబులమ్మ, పుల్లయ్య, బాలయ్య, మనిషా తదితరులు పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లిలో..



పెంట్లవెల్లిలో..

ఉపాధ్యాయులకు ట్యాబ్‌ల పంపిణీ



నవతెలంగాణ- కందనూలు

జిల్లాలోని నాగర్ కర్నూల్, బిజినపల్లి, కోడేరు, ఉరుకొండ, కల్వకుర్తి, అచ్చంపేట, అమ్రాబాద్, బల్మూర్, పదరా, లింగాల మండలాల ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు మంగళవారం మండల విద్యాధికారి కార్యాలయంలో డీఈవో డాక్టర్ గోవిందరాజులు ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కనీసం 10 విద్యార్థులుగల పాఠ శాలకు ఒకటి. 165 కంటే ఎక్కువ విద్యార్థులు గల పాఠశాలకు 2 చొప్పున ట్యాబ్‌లను అందించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, టీచర్ ఇన్ఫోలో ఆ పాఠశాల పేరుతో నమోదై ఉన్న ఉపాధ్యాయులకు వారి వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి అందించారు. జిల్లాలో 588 ప్రాథమిక పాఠశాలలకు 481 ట్యాబ్‌లు, 128 ప్రాథమికోన్నత పాఠశాలలకు 128, మొత్తం 716 పాఠశాలలకు 609 ట్యాబ్‌లు ఇవ్వడం జరుగుతుందని అని తెలియజేశారు. మంగళవారం 10 మండలాల ఉపాధ్యాయులకు బుధవారం పదిమండలాల ఉపాధ్యాయులకు అందజేయనున్నట్లు డీఈవో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో యూడైస్ తొలి మెట్టు ప్రగతి, విద్యార్థుల ప్రవేశాలు, టీసీల జారీ, మార్కుల వివరాల నమోదు, ఉపాధ్యాయుల సమాచారం, మనఊరు-మనబడి పనులపురోగతి, ఆదాయవ్యయాలు, మధ్యాహ్న భోజనం, విద్యార్థులు -తల్లిదం డ్రుల సమావేశాల నిర్వహణ తదితర పనులను పక్కాగా.. పారదర్శకంగా చేపట్టేందుకు ఉపాధ్యాయులు ట్యాబులను వినియోగించుకోనున్నట్లు డీఈవో తెలిపారు. పారదర్శకంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వివరా లను సైతం ట్యాబుల ద్వారా పర్యవేక్షణ చేయనున్నట్లు డీఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాసమగ్ర శిక్ష కో-ఆర్డినేటర్లు బరపటి వెంకటయ్య, నూరుద్దీన్, షర్ఫుద్దీన్, మురళీధర్‌రెడ్డి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం



నవతెలంగాణ -కందనూలు

టీఎస్ ఆర్‌టీసీ ఎండీ పిలుపుమేరకు నాగర్ కర్నూల్ డిపో ఆవరణలో మంగళవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. డిపో మేనేజర్ ధరమ్ సింగ్, స్థానిక ఆస్పత్రి మెడికల్ అధికారిణి అనిత శిబిరాన్ని ప్రారంభించారు. స్థానిక డిగ్రీ కళాశాల విద్యార్థులు, యూనియన్ బ్యాంకు ప్రతినిధులు, వాసవీ క్లబ్, ఆర్టీసీ రీజనల్ మేనేజర్ శ్రీదేవి, జిల్లా రవాణా శాఖ అధికారి ఎర్రి స్వామి పాల్గొని ఉద్యోగులు 46మంది రక్తదానాన్ని చేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. రక్త దానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి ఉద్యోగులు ట్రాఫిక్ ఇన్‌చార్జి బాల్‌రెడ్డి, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి



నవ తెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. జెడ్పీచైర్‌పర్సన్ బి శాంతాకుమారి రవీందర్ అధ్యక్షతన జిల్లా గ్రామీణ అభివృద్ధి, జెడ్పీటీసీ చిట్టెమ్మ అధ్యక్షతన సమావేసం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీచైర్‌పర్సన్ మాట్లాడుతూ.. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని తెలియజేశారు. జిల్లా అధికారులు అందరూ స్థాయి సంఘ సమావేశాలకుహాజరుకావాలని వర్షాకాలం సందర్భంగా గ్రామంలో నీరు నిల్వలేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. హరితహారంలో భాగంగా మొక్కలను విరివిగా నాటాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గౌర మ్మ, పెద్దకొత్తపల్లి రోహిణి, తాడూర్ జెడ్పీ సీఈవో ఉషా తదితరులు పాల్గొన్నారు.

జింకపిల్ల అప్పగింత



నవతెలంగాణ-కోడేరు

మండల పరిధిలోని సింగయిపల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరులు సోమవారం గొర్రెలు మేపుకొని ఇంటికి వస్తుండగా గొర్రెల మందలో ఒక జింక పిల్ల తప్పిపోయి వచ్చినట్లుగా గుర్తించారు. ఈ విషయాన్ని సింగయ్ పల్లి గ్రామానికి చెందిన పరుశురాముడు అనే వ్యక్తి అట్టి జింకపిల్లను సురక్షితంగా కొల్లాపూర్ ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందజేసి అప్పగించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. అనుకోకుండా జింకపిల్ల తప్పిపోయి గొర్రెల మందలో కలిసి వచ్చినందుకు అప్పగించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అడవి జంతువులు తప్పిపోయి వచ్చినట్లయితే వాటిని అడవిలోని తల్లిదగ్గరకే పంపించే ప్రయత్నం చేయాలని వాటిని ఇబ్బంది పెట్టకూడదని ఆయన సూచించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

వెల్దండ: మండల పరిధిలోని మర్రిగుంట తండాకు చెందిన సోనికి పేరిట ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన రూ.16500 వేల సీఎం సహాయ నిధి చెక్కును బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, సర్పంచ్ భూపతిరెడ్డి, మాజీ ఎంపీపీ జయప్రకాష్ బాధిత కుటుంబానికి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అలీ, నాయకులు జంగయ్య తదితరులు ఉన్నారు.



విధుల్లో నిర్లక్ష్యం వయిస్తే మెమోలు : కలెక్టర్



నారాయణపేట టౌన్ : విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అట్టి వారికి మెమోలు జారీ చేయాలని డీఆర్డీఓకు కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదే శించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశ మం దిరంలో సెర్ప్ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెర్ప్ పరిధిలో పని చేసే సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. ఈ సందర్భంగా రుణాలు, గ్రౌండింగ్ చేయనందుకు వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీనిధి రుణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ గోపాల్, అడిషనల్ డీఆర్డీఓ, డీపీఎం, ఏపీఎం, సీసీలు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిషేధంపై ర్యాలీ



జోగులాంబ గద్వాల : అంతర్జాతీయ మాదకద్రవ్యాలు దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో మహిళా శిశు సంక్షేమ దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల ప్రాణాంతక వినియోగం యువత జీవితాలను నాశనం చేస్తుందని, డ్రగ్స్ తీసుకో వడం , పొగ తాగడం, ఇంజెక్ట్ చేయడం , తినడం వల్ల మానసిక, శారీరక ఇబ్బం దులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు, మాదకద్రవ్యాల నిర్మూలన కోసం కృషి చేయాలని కోరారు . అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నిషేధంపై అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముసాయిదా బేగం, డీఎస్పీ రంగస్వామి , ఆబ్కారీ ఇన్స్పెక్టర్ గోపాల్, డీఈవో సిరాజుద్దీన్ , సీడబ్ల్యుసి సభ్యులు జయభారతి, శైలజ, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీపతి నాయుడు, డీసీపీఓ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా గ్రూప్-4 పరీక్షలు నిర్వహించాలి : కలెక్టర్



జోగులాంబ గద్వాల : జూలై 1న జరుగనున్న గ్రూప్ – 4 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం గ్రూప్ –4 పరీక్షల నిర్వహణపై కలెక్టర్ ఐ డీ ఓ సీ సమావేశం హాల్లో ు సూపరింటెండెంట్లు, లైజనింగ్ అధికారులు, రూట్ ఆఫీసర్లతో ముందస్తు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జులై 1న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పేపర్– 1 , మధ్యాహ్నం 2:30 నుంచి 5.00 గం టల వరకు పేపర్– 2 పరీక్ష ఉంటుందన్నారు. జిల్లాలో మొత్తం 14920 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, అందుకుగానూ మొత్తం 49 పరీక్షా కేంద్రా లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలన్నారు. పరీక్షల నిర్వహణ కోసం ప్రత్యేకా ధికారులను నియమించనున్నట్లు తెలిపారు. అభ్యర్థు లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలనీ,ఆశ, ఏ ఎన్ ఎం లు అందుబాటులో ఉండాలని, ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రభుత్వ నియమ ,నిబంధనలకు లోబడి పరీక్షా కేంద్రాలలో పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ఎలాంటి పొరపాట్లకు తావియ్యరాదని సూచించారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య పరీక్ష జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటు న్నామన్నారు. పరీక్షల నిర్వహణకు లైజన్ అధికారులను నియమించడం జరిగిందని, వారు చీఫ్ సూపరిం టెండెంట్లతో పాటు పరీక్ష కేంద్రంలో ఉండి, సమన్వయంతో పని చేయాలని సూచించారు. అన్ని విషయాలలోనూ అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు పరీక్ష కేంద్రాన్ని సందర్శించి, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకో వాల న్నారు. చీఫ్ సూపరింటెండెంట్లు గైడ్లైన్స్ అన్నింటిని పునఃశ్చరణ చేసుకోవాలన్నారు. ఇన్విజిలేటర్లు జాప్యం చేయకుండా కరెక్ట్ టైంకు ఓ ఎం ఆర్ షీట్ అందించే విధంగా ప్లాన్ చేసుకోవాలని , టైం ప్రకారం ప్రశ్నా పేపర్ ఇవ్వాలని, టైం పూర్తయిన వెంటనే తీసుకోవాలన్నారు.ఎక్కువ మంది ఉన్న పరీక్ష కేంద్రంలో అదనంగా అసిస్టెంట్ చీఫ్ సూపరింటెండెంట్ ను ఏర్పాటు చేయాలన్నారు. వికలాంగులకు గ్రౌండ్ ఫ్లోర్ లోనే పరీక్ష రాసేందుకు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రం లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్లు, రైటింగ్ పాడ్స్ అనుమతించరాదనీ తెలిపారు. పరీక్ష కేంద్రాలలోని అన్ని గదులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏవేని సీసీ కెమెరాలు పని చేయునట్లయితే ముందుగా తెలియ జేయాలని చీఫ్ సూపరింటెండెంట్లకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు ,మరుగుదొడ్లు, తదితర మౌలిక సదుపాయాలు ఉండేలా చూసుకోవాలన్నారు. పరీక్షా సమయంలో నిరంతరాయంగా విద్యుత్ ఉండేలా చూడాలనిసూచించారు. పరీక్షా కేంద్రా లకు అభ్యర్థులు సకాలంలో చేరుకునేలా ఆయా రూ ట్లలో తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలనీ ఆర్టీసీ అధికారికి సూచించారు. అదే విధంగా పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ కిట్, ఓ.ఆర్.ఎస్ పాకెట్లతో ఏఎన్ఎమ్ ను, ఆశా వర్కర్ ను అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. మీడియా ను ఎవ్వరిని కూడా పరీక్ష కేంద్రాలలోకి అనుమతించరాదని, ఆయా అధికారు లందరూ సమన్వయంతో పని చేసి గ్రూప్ 4 పరీక్షలు సజావుగా నిర్వహించాలని కోరారు. అభ్యర్థులకు ప్రశ్నా పత్రాలు, ఓ.ఎం.ఆర్ షీట్‌లను ఇచ్చే సమయంలో అభ్య ర్థులకు బబ్లింగ్ విధానంపై అవగాహన కల్పించాలన్నారు. బబ్లింగ్‌లో ఏ మాత్రం పొరపాటు జరిగినా పరిగణలోకి తీసుకోవడం జరగదన్న విషయాన్ని తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్డీఓ రాములు, తాహసీల్దార్లు , సూపరింటెండెంట్లు, లైజినింగ్ అధికారులు, రూట్ ఆఫీసర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చేనేత బంధు ఇవ్వాలి : సీఐటీయూ



నారాయణపేటటౌన్ : చేనేత కార్మికులకు చేనేత బంధు ప్రవేశపెట్టాలని చేనేత కార్మిక సంఘం పట్టణ నాయకులు అంబు, సీపీఎం జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామిరెడ్డి ,సీఐటీయూ జిల్లా నాయకులు బాల్‌రామ్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని భారంబావి నుండి మెయిన్ రోడ్ మీదుగా చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో ర్యాలీతో బయలుదేరి మునిసిపల్ పార్క్ దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామారెడ్డి మాట్లాడుతూ దళిత బంధు మాదిరిగానే.. చేనేత కార్మికులకు చేనేత బంధు ప్రవేశపెట్టి చేనేత కార్మికుడికి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఇస్తున్న బీసీ కుల వృత్తులకు లక్షరూపాయల సాయాన్ని చేనేత కార్మికులకు కూడా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. అతి తక్కువ వేతనంతో జీవిస్తున్న చేనేత కార్మికులకు ప్రభుత్వం చేయూత ఇవ్వాలన్నారు. చేనేతను కాపాడాలని తగిన వేతనం లేక ఇళ్ల స్థలాలు , తదితర సమస్యలతో ఏండ్లు ఎదురుచూసిన చేనేత కార్మికుల సమస్యలు పరిష్కారం కావటంలేదన్నారు. అర్ధకలితో అలమటిస్తున్నారని, అప్పుల ఊబిలో నుంచి బయట పడలేక ఉరితాడుకు వేలాడుతు న్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి వెంటనే చేనేత కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో కునే తులసీ దాస్, నీలేష్, కృష్ణ, లక్ష్మీనారాయణ, సాగర్, నరేష్, రానా, బాలకృష్ణ ,బాలు ,ఇస్మాయిల్, చేనేత కార్మికులు, మహిళా చేనేత కార్మికులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు మారిన..
మారని పేదల బతుకులు..

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు



ఉండవల్లి : ప్రభుత్వాలు మారిన పేదల బతుకుల్లో మార్పు రాలేదని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు అన్నారు. మంగళవారం మానవపాడు మండల కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తాహసీల్దార్ ధరణి షా కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పేదలను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు.ఇప్పటికైనా కేంద్రం రూ. 10 లక్షలు, రాష్ట్రం ఐదు లక్షల చొప్పున కుటుంబంలోని ఇల్లు లేని వారికి ఆర్థిక సాయం చేసి ఇల్లు మంజూరు చేసేవిధంగా చూడాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇంటికి రూ.7 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేస్తే సామాన్యుడు ఇల్లు కట్టుకోవడానికి మూడు లక్షలు ఏపాటికి సరిపోతాయని ప్రశ్నించారు. నిరుపేదలకు కుడు, గూడు, గుడ్డతో జీవనోపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. మట్టిమిద్యల్లో గుడిసెల్లో అద్దె ఇళ్లలో ఉన్న వారికి జాగా ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు రూ.15 లక్షలు చెల్లించాలని కోరారు.మానవపాడు మండల కేంద్రంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన ఐదు ఎకరాల భూమి ఇంటి స్థల లేని వారికి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల అధ్యక్షులు రాజు , నాయకులు మాణిక్ భాష , రంగా , అర్చన, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాలు..



మరికల్ : మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామంలో ఘనంగా ఆషాడ మాస బోనాలు వేప దోరణాలతో ఆలయం చుట్టూ అలంకరించి ఘనంగా నిర్వహించారు. మాదాసి కురువలో అమ్మవారికి ఉదయం అంబలి కుండలతో , సాయంకాలం బోనం కుండలతో నైవేద్యం సమర్పించి తమ గొర్రెలను , వ్యవసాయం, వ్యాపారం అభివృద్ధి చెందాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాదాసి కురువ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారు మల్లేష్, హన్మంతు, లక్ష్మయ్య తిరుపతయ్య ,అనంతరావ్, మల్లేష్ , నరేందర్, గ్రామ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు , మహిళలు, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విజేతలను అభినందించిన డీఈఓ

జోగులాంబగద్వాల : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఆర్థిక అక్షరాస్యత క్విజ్‌లో గెలుపొందిన విజేతలను జిల్లా విద్యాధికారి మహమ్మద్ సిరాజుద్దీన్ అభినందించారు. ఆర్థిక లావాదేవీలపై కనీస సమాచారం ఉండాలని వారి తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు . జిల్లాలో ఐదు కేంద్రాలలో జరిగిన ఆర్థిక అక్షరాస్యత క్విజ్‌లో గెలుపొందిన వారికి జిల్లా స్థాయిలో జులై 4న క్విజ్ ఉంటుందని, జిల్లా విద్య సమన్వయ అధికారి ఎస్తేరు రాణి , బ్యాంకు మేనేజర్(ఎల్‌డీఎం) అయ్యప్ప రెడ్డి తెలిపారు. వివిధ క్రేంద్రాలలో గెలుపొందిన ముగ్గురు విజేతలు హాజరు కావాలని కోరారు. గద్వాల కేంద్రంలో జరిగిన విజేతలను మండల విద్యాధికారి సురేష్, ప్రధానోపాధ్యాయులు జహురుద్దీన్ ,విష్ణు, అభినందించారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు



గట్టు : మండల కేంద్రం లోని జెడ్పీహెచ్ఎస్‌లో ఆర్‌బీఐ ఆదేశాల మేరకు .. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మేనేజర్ మాచర్ల సురేష్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై మండల స్థాయి విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఆర్థిక పొదుపు, డిజిటల్ లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని, అందరికీ అవగాహన పరచాలని తెలిపారు. విద్యార్థులు క్విజ్ లో పాల్గొని ఆర్థిక అవగాహన పొందుటకు ఇది ఆవశ్యకత కార్యక్రమంగా తమ అభిప్రాయాలను వ్యక్తీకరించారు. సైబర్ సెక్యూరిటీ, ద్రవ్య వినియోగం, పొదుపు, వ్యయాల నిర్వహణ పట్ల అవగాహన కలిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాచర్ల బ్రాంచ్ మేనేజర్ సురేష్, కౌన్సిలర్ రవి సాగర్, గట్టు మండల విద్యాధికారి కొండా రెడ్డి, గట్టు కాంప్లెక్స్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ ఓబులేష్ గారు, ఆరగిద్ద హెచ్ఎం జహీర్ బేగ్, కృష్ణ గౌడ్, శ్రీధర్ రెడ్డి, శీలన్న, జిన్ను నరసిం హులు గౌడు, అశోక్ తదితర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతన చట్టం అమలుచేయాలి

- ఏ ఐ పీ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు సలీం



ఉట్కూర్ : వ్యవసాయ కార్మికులకు సమగ్ర కనీస వేతనాల చట్టం చేయాలని, రోజు కూలి రూ.600లు చెల్లించాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సలీం , జిల్లా ఉపాధ్యక్షులు ఎల్కోటి చెన్నప్ప డిమాండ్ చేశారు. మంగళవారం అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మికులకు రోజు కూలి రూ. 600లు చెల్లించాలని, మహిళలకు సమాన పనికి సమాన ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రమైన ఊట్కూర్ తాహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి అనంతరం తాహసీల్దార్ తిరుపతయ్యకు వివిధ డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 40 కోట్ల మంది వ్యవసాయ రంగంలో కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. వ్యవసాయంలో ప్రధాన పాత్ర కూలీలదేనని, వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ పెరగడంతో కూలీలకు పని దొరకక , వేతనం గిట్టుబాటు కాక ఇతర రంగాలలో భవన నిర్మాణం తదితర పనుల కోసం వలస వెళ్ళారని పేర్కొన్నారు. మహిళలు ఎక్కువగా వ్యవసాయ రంగంలో కలుపు తీయడం, కోతలు కోయడం , వరి నాట్లు వేయడం , పత్తి తీయటం నూర్పిల్లు చేయడం , కాలువలు తీయడం అనేక పనులు చేస్తున్నా.. పెరిగిన ధరలకు కనుగుణంగా కనీస కూలీ రూ.600లు ఇవ్వాలని, ప్రభుత్వం కనీస వేతనం కేవలం రూ. 375 రూపాయలు మాత్రమే ఇవ్వాలని చెప్తున్నట్లు పేర్కొన్నారు. 50 ఏళ్ళు నిండిన ప్రతి వ్యవసాయ కార్మికుడికి పదివేల జీవన భృతి ఇవ్వాలని, వ్యవసాయ రంగంలో కార్పొరేట్ వల్ల పెద్ద పెట్టుబడిదారులకు లాభాలు తప్ప వ్యవసాయ కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేదని పేర్కొన్నారు. వ్యవసాయ కార్మికులకు ఇండ్ల స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని, స్థలం ఉన్నవారికి కేంద్రం ఐదు లక్షలు రాష్ట్ర 5 లక్షల చొప్పున నిర్మాణానికి అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళన కార్యక్రమంలో భాగంగా మండలంలో గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేస్తూ వ్యవసాయ కార్మికులను చైతన్యవంతం చేసేందుకు సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల29 వరకు కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తూ జూన్ 30న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించబోతున్నామని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎల్. గోవిందు, వడ్డే సరోజ , లక్ష్మి, నరసింహులు , రాజు, వివిధ గ్రామాల వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి : కలెక్టర్



ఊట్కూర్ : వర్షాకాలంలో టార్గెట్ ప్రకారం హరితహారంలో మొక్కలు నాటి సంరక్షించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. మంగళవారం ఊట్కూర్, మక్తల్ అవెన్యూ ప్లాంటేషన్ కలెక్టం, అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్‌తో కలిసి మండలంలోని తిప్రస్‌పల్లి శివారి నుంచి మల్లేపల్లి గ్రామ శివారు వరకు రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటే కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. మొక్కలు రోడ్డుకు ఇరువైపులా నాటేలా చర్యలు తీసుకోవా లన్నారు. వర్షాకాలంలో నాటడానికి ఫిట్టింగ్ సిద్ధం చేయాలన్నారు. తిప్రస్ పల్లి గ్రామ శివారులో కలెక్టర్ మొక్కలు నాటి నీళ్లు పోశారు. రోడ్డు వెంట ఫిట్టింగ్ పనులను కలెక్టర్ పరిశీలించారు. మండ లంలో నాటిన మొక్కలు పరిశీలించి ఈ యాప్ ద్వారా మొక్కలు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మల్లేపల్లి శివారు లో అవెన్యూ ప్లాంటేషన్ పరిశీలించి లింగంపల్లి దగ్గర జెడ్పీ చైర్ పర్సన్ వనజమ్మతో కలిసి మొక్కలు నాటారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. అలాగే ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఖాళీగా ఉన్న క్వార్టర్స్‌ను పరిశీలించి గురుకుల జూనియర్ కళాశాలలోకి మార్చేందుకు పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. అలాగే కస్తూరిబా విద్యాలయం రూ.15 లక్షల చేపట్టిన ప్రహరీ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ , ఎంపీడీవో కాళ్ళప్ప, ఈసీ శ్రీనివాస్, తాహసీల్దార్లు, మున్సిపల్ కమిషర్, పంచాయత్ కార్యదర్శులు పాల్గొన్నారు.

సాంకేతికతను ఉపయోగించి బోధించాలి

జోగులాంబ గద్వాల : ఆధునిక కాలానికి అనుగుణంగా విద్యార్థుల అవసరాలను పరిగణలోకి తీసుకొని శాస్త్ర సాంకేతికతలను ఉపయోగించి విద్యా బోధన చేయాలని జిల్లా సమన్వయ అధికారి ఎస్తేర్ రాణి తెలిపారు. మంగళవారం గురుశాల అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల భవన్‌లో ఒకరోజు కార్యశాల , శిక్షణ కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి 25 ఉపాధ్యాయులు హాజరయ్యారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలని గురుశాల ప్రతినిధులు సునీత భట్, నందిని తెలిపారు . ఈ కార్యశాలలో వివిధ కృత్యాలు నిర్వహించి విద్యార్థులకు బోధించే ఆధునిక పద్ధతులను వివరించి తెలిపారు జిల్లా నుండి 25 మంది విషయ నిపుణులకు సర్టిఫికెట్స్, బహుమతులు అందజేశారు .

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి



జోగులాంబ గద్వాల : ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని గద్వాల ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో డాక్టర్ వేనిమా తేజస్వి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రమేష్, సీఐ దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, ఎండీ సజ్జనార్ పిలుపు మేరకు .. తెలంగాణలోని అన్ని ఆర్టీసీ బస్టాండ్లలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా గద్వాల ఆర్టీసీ డిపోలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తం అందించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రెడ్ క్రాస్ చైర్మన్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విరివిగా రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేసి రక్తం బ్లడ్ బ్యాంకులో నిలువచేసి అవసరాలకు వాడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సెక్యూరిటీ ఇన్చార్జి శ్రీజ, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్ నరేష్, వెంకటేశ్వర్ రెడ్డి, పిఆర్ఓ రాకేష్, స్టాఫ్ నర్స్ రాధమ్మ, గంగమ్మ డిపో సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగ జరుపుకోవాలి : సీఐ



నారాయణపేటటౌన్ : ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగ జరుపుకోవాలని సీఐ రవిబాబు సూచించారు. మంగళవారం ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు.. సీఐ, ఎస్ఐ సురేష్‌లు నారాయణపేట పోలీస్ స్టేషన్లో రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పండుగలను కుల,మతాలకతీతంగా ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్ రద్దీ లేకుండా, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. బక్రీద్ పండుగ రోజు వ్యర్థాలను, జంతువుల కళేబారాలను ఎక్కడంటే అక్కడ పడేయకుండా మున్సిపాలిటీ వాళ్లు సూచించిన ప్రదేశాల్లో, మున్సిపాలిటీ వాహనాలలో మాత్రమే వేయాలని, పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం బువ్వమ్మ గుట్ట ఈద్గా దగ్గర ముస్లిం ప్రార్థనల సందర్భంగా మత పెద్దలతో పార్కింగ్ స్థలాల ఏర్పాటు, బందోబస్తు తదితర విషయాల పై పోలీసులు చర్చించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

అంకితాభావంతో విధులు నిర్వర్తిస్తేనే గుర్తింపు

- ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు



నారాయణపేట టౌన్ : మే నెలలో ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన16మంది పోలీస్ అధికారులకు, సిబ్బందికి కేపీఐ రివార్డ్స్ ప్రోత్సహకాలను ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా పరిధిలో ఫంక్షనల్ వర్టికల్ వారీగా మే నెలలో విధినిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించారు. ప్రతిభ కనబరిచే సిబ్బందిని అధికారులను గుర్తించి ప్రతి నెల కేపీఐ రివార్డ్స్ అందజేస్తామని తెలిపారు. ప్రతినెల అధికారులను సిబ్బందిని ప్రోత్సహించే విధంగా రివార్డులు, అవార్డులు, ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందించడానికి అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఫంక్షనల్ వర్టికల్ వారీగా పోటీపడి విధులు నిర్వహించి రివార్డులు, అవార్డులు పొందాలని సూచించారు. ఆన్లైన్ డాటా నమోదు పరిచిన విధంగా సీసీటీఎన్ఎస్, టీఎస్ కాప్ ఆధారంగా వారి పనితనాన్ని బట్టి పూర్తి పారదర్శకంగా రివార్డ్స్, అవార్డ్స్ అందింస్తున్నట్లు తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు, డీసీఆర్బి డీఎస్పీ వెంకటేశ్వరరావు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా ఆరోగ్య కేంద్రం విజయవంతం

- ఆరోగ్య కేంద్ర వైద్యులు రజియా బేగం



ఉండవల్లి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం మహిళా ఆరోగ్య పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రజియా బేగం అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మనవపాడులో మహిళలకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు నిర్వహించి గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.18 సంవత్సరాలు పైబడిన మహిళలకు ప్రత్యేకంగా చొరవ తీసుకొని ఆరోగ్య సలహాలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. స్త్రీలకు రక్తహీనత, రక్త స్రావణ, నోటి క్యాన్సర్, బ్లడ్ ,మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లు, లైంగిక వ్యాధులు తదితర వాటిపై మహిళలకు ప్రత్యేక చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. పరీక్షల అనంతరం మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చికిత్సలో 68 మంది స్త్రీలకు పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. 26 మంది రక్తహీనత పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం పీ హెచ్ సీ ఓ సత్యనారాయణ, హెల్త్ సూపర్వైజర్ చంద్రన్న , సంధ్యారాణి , తిరుపాలమ్మ సోనీ , మరియమ్మ , ఆశా వర్కర్లు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం



నర్వ : నర్వ మండలంలోని పెద్ద కడుమూర్ గ్రామంలో బీ ఆర్ ఎస్ నర్వ మండల సోషల్ మీడియా కన్వీనర్ శేఖర్ గౌడ్ తల్లి ఈడిగ నరసమ్మ ఆనారోగ్య ంతో సోమవారం మృతి చెందింది.ఈ విషయం తెలుసుకున్న బీ ఆర్ఎస్ మండల నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి, అంత్యక్రి యల నిమిత్తం రూ.15,000/–ల ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబా నికి బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మణ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ రాధా వెంకటయ్య, బీఆర్ఎస్ మండల నాయకులు దండు అయ్యప్ప,శ్రీకాంత్ రెడ్డి,నర్వ కృష్ణయ్య, మాజీసర్పంచ్ రాములుగౌడ్, ఇమామ్‌సాబ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మల్దకల్ : దాసరిపల్లి గ్రామానికి చెందిన నడిగడ్డ యువకవి అవనిశ్రీ గారి మాతృమూర్తి సవారమ్మ (65) గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం సాయంత్రం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న జెడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య వారి స్వగృహంకు చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.